Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 29.12.2017, శుక్రవారం    సంపుటి : 37 సంచిక : 30    పేజీలు : 12, వెల : ₹ 5


కేర్
డా॥ అలూరు స్వరూప్ కుమార్ రెడ్డి M.D.S.
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
పొగతోట, నెల్లూరు ✆ 9247004747
ఉచిత (క్యాష్‌లెస్) దంత వైద్యసేవలు
• రాష్ట్ర పోలీస్ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత
• రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు EHS (ఎంప్లాయిస్ హెల్త్ స్కీము)


# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి    సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

2018
పాఠకులకు, ప్రకటనకర్తలకు, చందాదారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు. సం/-
2018

2018లోనే ఎలక్షన్స్?

# ముందస్తు యుద్ధానికి సిద్ధం



> రాష్ట్రంలో తమ పరిస్థితి బాగావుందనుకుంటున్న చంద్రబాబు
> అనుకూల వాతావరణంలోనే ఎన్నికలకు సమాయత్తం

రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మనకు అనుకూలంగా వుంది. మన పరిపాలన అద్భుతంగా ఉంది. మన అభివృద్ధి పథకాలకు ప్రజలు జేజేలు కొడుతున్నారు. మనం చేసిన రెండు పుష్కరాలు ప్రజలను మెప్పించాయి. మనం కడుతున్న అమరావతి రాజధానికి ప్రపంచ దేశాలే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. పోలవరం, పట్టిసీమ, పురుషోత్తమ పట్నం ప్రాజెక్ట్‌లైతేనేమీ, ఋణమాఫీ అయితేనేమీ.... ఇవి చంద్రబాబే చేయగలడు అనిపించేలా చేసాం. కాపు రిజర్వేషన్లతో ఆ వర్గం వారినీ దూరం కాకుండా చేసుకున్నాం, బి.సిలు మనల్ని వదిలి

(మిగతా 11వ పేజీలో)





నెల్లూరు 'దేశం'లో...

# అంతర్మథనం

పోటీచేస్తే గెలుస్తామా..? లేదా...?? అన్న అనుమానం

11లో




Fedora
ఆక్వా రైతు సోదరులకు,
మా కస్టమర్లకు, డీలర్లకు, మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018
రాబోయే సంవత్సరంలో లాభాల పంటతో
రైతుల ఇంట సిరి పొంగిపొర్లాలని
మా ఆకాంక్ష




Fedora Sea Foods Private Limited
(In Collaboration with PING TAI Enterprises Co., Ltd., Taiwan)
Regd office: 16-08-201, Ramalingapuram, Nellore -524003
Ph: 0861-2335002 Email: fedoraseafoods@gmail.com

వారం వారం క్రమం తప్పని రొయ్యల బరువు పెరుగుదల
రోగాలొచ్చినా తట్టుకొనే రోగ నిరోధక శక్తి
అతి తక్కువ ఎఫ్‌సిఆర్ అతి ఎక్కువ సర్వైవల్
ఇది మా మాట కాదు 'మార్వా', 'వీటా' ఫీడ్ వాడే రైతులు
మాకిస్తున్న మెరిట్ సర్టిఫికేట్




# గంగను వదిలి బెంగ తీర్చండి

## - పనబాక డిమాండ్

కోట, వాకాడు, చిల్లకూరు, చిట్టమూరు మండలాలలో 20వేల ఎకరాల్లో నీళ్ళు లేక వరిపంట ఎండిపోతుందని, అది చూసి రైతు కడుపు మండిపోతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 26వ తేదీ నెల్లూరులోని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తెలుగుగంగ నుండి స్వర్ణముఖి బ్యారేజీకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కండలేరు నుండి చెన్నైకు, చిత్తూరుకు మాత్రం నీళ్ళు తరలిస్తున్నారు. నెల్లూరు రైతులను మాత్రం ఎండబెడుతున్నారు. కండలేరు నుండి నీళ్ళిస్తారనే ఆశతో 20వేల ఎకరాల్లో రైతులు నార్లు వేసారు. కాని, అధికారులు మాత్రం నీళ్ళు వదలడం లేదు. ఆ విషయాన్ని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం కనిపించలేదు. రైతుల దుస్థితి గమనించి ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరచి నీళ్ళు విడుదల చేయాలని, లేదంటే రైతులతో కలసి తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సి.వి.శేషారెడ్డి, చేవూరు దేవకుమార్‌రెడ్డి, మాజీ జడ్పీఛైర్మెన్ పి.చెంచలబాబుయాదవ్, ఉడతా వెంకట్రావ్, ప్రత్తి సీతారాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కవితా సంపుటాలకు ఆహ్వానం

సుప్రసిద్ధ కవి స్వర్గీయ నాగభైరవ కోటేశ్వరరావు పేరు మీద ఇస్తున్న నాగభైరవ పురస్కారం-2017(ద్వితీయ నాగభైరవ అవార్డు కోసం) కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నట్లు డా॥ నాగభైరవ అవార్డు కమిటి ప్రధాన కార్యదర్శి చిన్ని నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2016, 2017లో వెలువరించిన వచన కవితా సంపుటాలను 2018 జనవరి 30వ తేదీలోగా చిన్ని నారాయణరావు, ప్రధానకార్యదర్శి, శ్రీకేతనమ్, ఆదిత్యనగర్, చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు, నెల్లూరు-3 చిరునామాకు పంపుకోవాలన్నారు. ఉత్తమ కవితా సంపుటికి రూ. 5వేలు నగదు సత్కారం ఉంటుంది, 2018 ఫిబ్రవరిలో జరిగే నాగభైరవ అవార్డు సభలో సత్కారం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 944020942 నెంబరులో సంప్రదించాలని కోరారు.

సింహపురి సమాచారం

# అభివృద్ధిపై చర్చిద్దాం రా...!

## అనిల్‌కు నుడా ఛైర్మెన్ సవాల్

నెల్లూరు ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనేదానిపై నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్‌తో చర్చించేందుకు తాను సిద్ధంగా వున్నానని నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సవాల్ విసిరాడు. 27వ తేదీ నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరపురం వద్ద మంత్రి నారాయణ ఆధ్వర్యంలో తెలుగు దేశం ప్రభుత్వం కట్టిస్తున్న ఎన్టీఆర్ ఇళ్ళు నాణ్యంగా వున్నాయో, లేక వై.యస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్ళు నాణ్యంగా ఉన్నాయో చర్చించి తేల్చడానికి తాము సిద్ధంగా వున్నామన్నారు. గత పదేళ్ళ కాంగ్రెస్‌పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని, ఈ మూడున్న రేళ్ళ తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి తప్ప అవినీతి లేదని చెప్పారు. అహోరాత్రులు కష్టపడి పనిచేస్తున్న మంత్రి నారాయణపై ఎమ్మెల్యే అనిల్ చీటికి మాటికి నోరు పారేసుకోవడం పద్ధతి కాద న్నారు. మంత్రి నారాయణ కృషితోనే ఇప్పటికి నగరానికి 33వేల ఇళ్ళు వచ్చాయి. మరో 10వేల ఇళ్ళు రాబోతున్నాయి. 1100



కోట్లతో భూగర్భడ్రైనేజీ, తాగునీటి పథకాల పనులు మంత్రి చలవే! ఇంతమంచి మంత్రిని పట్టుకుని విమర్శించడానికి నీకు నోరెలా వస్తుందని కోటంరెడ్డి శీనయ్య ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఆర్.కె.టి.శేషయ్య, ధర్మవరం సుబ్బారావు, ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, పిండి సురేష్, మొయినుద్దీన్, కువ్వారపు బాలాజీ, జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పికి వరం.. కోస్తా తీరం

## అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల ప్రారంభోత్సవంలో తెలంగాణ డిజిపి కృష్ణప్రసాద్





వెయ్యి కిలోమీటర్ల పొడవు కలిగిన సముద్ర తీరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక వరమని, ఈ తీరంలో కృష్ణపట్నం పోర్టు వుండడం ప్రగతికి చిక్కిన చక్కని అవకాశమని తెలంగాణ రైల్వే రోడ్డు సేఫ్టీ విభాగం డిజిపి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన పోర్టులో అంతర్జాతీయ సెయిలింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నంపోర్టులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలను నిర్వహించడం పట్ల తన హర్షం ప్రకటించారు. సెయిలింగ్ పోటీలకు ఈ ప్రాంతం ఎంతో అనువుగా వుందన్నారాయన. సెయిలింగ్‌లో శిక్షణ కోసం నవయుగ సెయిలింగ్ అకాడమీని ఏర్పాటు చేయడాన్ని ఆయన అభినందించారు. కృష్ణపట్నం పోర్టు సి.ఇ.ఓ అనిల్ ఎండ్లూరి మాట్లాడుతూ సెయిలింగ్ పోటీలను అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. 11దేశాలకు చెందిన 160 మంది సెయిలర్లు ఈ పోటీలలో పాల్గొనడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ కె.ప్రవీణ్‌కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.వి.రమణయ్య, కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్స్ సతీష్, భాస్కర్‌రావు, తమిళనాడు సెయిలింగ్ అకాడమి ఛైర్మెన్ అశోక్ ఠక్కర్, ధర్మశాస్త్రి, చంద్రశేఖర్, ప్రదీప్‌గౌర్ తదితరులు పాల్గొన్నారు.




నూతన సంవత్సర మరియు ఓం సంక్రాంతి శుభాకాంక్షలు

మా "మురళీకృష్ణ" నేతి మిఠాయిలతో మా ఆత్మబంధువులు, కస్టమర్ దేవుళ్ళు అందరూ ఈ నూతన సంవత్సరాన్ని ఆనందంగా, తియ్యతియ్యగా ప్రారంభించాలని కోరుకుంటూ...

స్వీట్స్ గిఫ్ట్‌ప్యాకింగ్ బాక్స్‌లలో లభించును

డిసెంబర్ 31 మరియు జనవరి 1వ తేదీ మాత్రమే

మురళీకృష్ణ నేతిమిఠాయిలు

మద్రాసు బస్టాండ్ దగ్గర, నెల్లూరు. ఫోన్: 2327522, 2336616, 2326888.

మరియు ఆర్టీసీ ఎదురుగా వున్న మురళీకృష్ణ ఘీస్వీట్స్ మరియు మాగుంట లే అవుట్‌లోని "నిర్వాణ రెస్టారెంట్" నందు కూడా లభించును. ఫోన్: 2321777

# పేదలపైనా... మీ ప్రతాపం!

- అధికారులపై ఆగ్రహించిన నగర ఎమ్మెల్యే అనిల్
- ఆక్రమణల తొలగింపుతో సాలుచింతలలో ఉద్రిక్తత
- ఎమ్మెల్యే అనిల్ అరెస్ట్ ఆపై విడుదల



ఎమ్మెల్యే అనిల్‌ను అరెస్ట్ చేసి లాక్కెళుతున్న పోలీసులు

పేదలపైనా మీ ప్రతాపం? పూరి గుడిసెల్లో ఉండేవారి పైనా మీరు అధికారం చెలాయించేది? ఉన్నపళంగా మీరు ఇళ్లు కూల్చేస్తే... ఈ చలిలో వాళ్లు ఎక్కడికి పోవాలంటూ నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ నెల 27వ తేదీ రాత్రి నెల్లూరు నగరం సాలుచింతల ప్రాంతంలో నెల్లూరు - ముంబయిరోడ్డు విస్తరణలో భాగంగా అడ్డంగా ఉన్న వంద ఇళ్లను అధికారులు తొలగించారు. దీంతో బాధితులందరూ రోడ్డున పడ్డారు. విషయం తెలుసుకున్న అనిల్‌కుమార్‌యాదవ్ 28వ తేదీ ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లారు. బాధితులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఎమ్మార్వో ముత్యం నరసింహాలును ఈ విషయమై నిలదీసారు. జిల్లాలో వేలాదిమంది తెలుగు దేశం నాయకులు వందల ఎకరాలు ఆక్ర మించుకున్నారని, వాటిని ఏమి చేశారని ప్రశ్నించారు. మీకు దమ్ముంటే అధికార పార్టీ నాయకుల ఆక్రమణలను తొలగించా లని సవాల్ విసిరారు. ఇక్కడ నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపధ్యంలో పోలీసుల రంగప్రవేశం చేసి ఎమ్మెల్యే అనిల్‌ను, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ అశోక్‌ను అరెస్ట్ చేసి నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనిల్‌కు మద్దతుగా వైసిపి జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హుటాహుటిన పోలీసుస్టేషన్‌కు తరలివచ్చారు. వైసిపి కార్యకర్తలు కూడా పెద్దఎత్తున ఇక్కడకు చేరుకోవడంతో ఉద్రిక్తవాతావరం ఏర్ప డింది. స్టేషన్ వద్ద అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 50ఏళ్ళ నుండి నివాసం ఉంటున్న పేదవాళ్ళకు ప్రత్యామ్నాయం చూపకుండా రాత్రికిరాత్రి వంద ఇళ్ళను కూల్చాల్సిన అవసరం ఏమొ చ్చిందని ప్రశ్నించారు. 20రోజుల క్రితం ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌ను కలిసి బాధితులకు ప్రత్యామ్నాయం చూపిస్తే ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారంత తెలిపారని, అందుకు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ స్పందించారని, ఇంతవరకు ఏ మార్గం చూపకుండానే వాళ్ళను రోడ్డున పడేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేసేంతవరకు ఎమ్మెల్యే అనిల్‌తో కలిసి తాము పోరాడతామన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 50ఏళ్ళుగా పేదలు నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం వారే వాళ్ళకు కరెంట్ కనెక్షన్లు, కొళాయి కనె క్షన్‌లు ఇచ్చారని, ఇంత అత్యవసరంగా వారి ఇళ్ళను కూల్చాల్సిన అవసరం ఏమొ చ్చిందని ప్రశ్నించారు. ఇతర దేశాలపై సర్జికల్ దాడులు చేసినట్లుగా పోలీసు బలగాలను పెట్టి వాళ్ళ ఇళ్ళను కూల్చడం అన్యాయమన్నారు. స్టేషన్ నుండి విడుదలైన అనంతరం ఎమ్మెల్యేలు అనిల్, కోటంరెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో ఆయనను కలిసి బాధితులకు ప్రత్యామ్నాయం చూపించా లని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.



మీడియాతో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్



లక్కీడ్రా తీసి విజేతను ప్రకటిస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

# వ్యాపారంలో భేష్ చందన బ్రదర్స్

నెల్లూరు నగరంలోని సిఎంఆర్ షాపింగ్‌మాల్‌లో ఈ నెల 27న జరిగిన సిఎంఆర్, చందన క్రిస్మస్ బంపర్‌డ్రాలో నెల్లూరుజిల్లా కావలికి చెందిన ఏంజెల్ కాకాని విజేతగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ బంపర్‌డ్రాను తీసి విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలు పొందడం అభినం దించదగ్గ విషయమని చెబుతూ చందన సంస్థ ఉన్నతికి కారణమైన నిర్వాహకులను అభినందించారు. వీక్లీ లక్కీడ్రాలో ద్విచక్ర వాహనాలు గెలుచుకున్న కల్యాణి, సందీప్‌కుమార్‌లకు మంత్రి బైక్‌లను అందజేశారు. డైలీడ్రా విజేతలైన 20 మందికి గృహోపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్పొరేటర్లు డాక్టర్ జడ్.శివప్రసాద్, డి.రాజానాయుడు, సిఎంఆర్ అధినేత ఎం.శ్రీనివాసరావు, రాజీయాడ్స్ నిర్వాహకులు మోపూరు పెంచలయ్య, మేనేజర్ వాసు పాల్గొన్నారు.

# బాస్ దృష్టికి పోలీసు బాధలు



ఎస్పీకి పోలీసు సమస్యలు వివరిస్తున్న ఎం.ప్రసాదరావు

ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీసు అధికారుల సంఘం సర్వసభ్య సమా వేశం నెల్లూరులోని ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో పోలీసు సమస్య లపై అజెండాను తయారు చేసి జిల్లా ఎస్పీ రామకృష్ణ దృష్టికి తీసుకెళ్ళారు. సిబ్బందికి హెచ్ఆర్‌ఏ మంజూరు చేయాలని, పోలీసు క్వార్టర్స్‌కు మరమత్తులు చేయాలని, ఏఆర్ సిబ్బందికి టర్న్ డ్యూటీ ప్రకారం డ్యూటీలు వచ్చేలా ప్లటూన్లు ఏర్పాటు చేయాలని, మహిళా సిబ్బందికి వెయిటింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, పదవీ విరమణ చేసిన సిబ్బందికి విరమణ చేసిననాటికి బెనిఫిట్స్ అన్నీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరగా, ఎస్పీ రామకృష్ణ సుముఖంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు ఎం.గంగాధర్, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, హోంగార్డ్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఏఆర్ ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

Mayuri Restaurant
MULTICUISINE
Pogathota, Nellore
☎ 2329601, 2349679

INDIAN
CHINESE
TANDOOR
MEALS
NELLORE DUM BIRIYANIES
ICE-CREAMS
Carry Home
For HOME DELIVERY
CALL - 2336889

We undertake OUT-DOOR CATER

Venkataramana Vilas
Padmavathi Fast Foods
High Quality Pure Vegetarian
TIFFIN, COFFEE, MEALS, ICE-CREAMS & COOL DRINKS
POGATHOTA, NELLORE. ☎ 2328659, 2349677



## 'ప్రభా'తం

# గిట్టుబాటు కాని సేద్యం

రైతుకు ప్రాణప్రదమైన గిట్టుబాటు ధరలు సక్రమంగా లేకపోవడం దారుణం, దయనీయం. స్వేదంతో చేసే సేద్యం.. చివరికి స్వేదాన్నే మిగిలిస్తే రైతన్నలు ఇక ఎలా బతకాలి?... ఇకనైనా రైతు భద్రతకు, రైతు సంక్షేమానికి కొంగ్రొత్త విధానాలను ప్రవేశపెట్టి, చిత్తశుద్ధితో కార్యాచరణ పథకాలను అమలుచేయడమే తక్షణ కర్తవ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి.



అది ఏ వ్యాపారమైనా సరే, వస్తువు ఉత్పత్తి ధర కన్నా, వినియోగదారునికిచ్చే ధర అధికంగానే ఉంటుంది. కారణం, అందులో ఖర్చులు పోను కొంత ఆదాయానికే ఆ వస్తువును విక్రయిస్తుంటారు. అందువల్ల వ్యాపారం ఎప్పుడూ మూడుపువ్వులు ఆరు కాయలుగానే ఉంటుంది. కానీ, ఇక్కడలా కాదు. ఇది వ్యవసాయం. స్వేదంతో కలిపి చేసే సేద్యం. ఆరుగాలం కష్టపడి, తొలికోడి కూయకముందే పంటపొలాల్లోకి వెళ్ళి రాత్రనక, పగలనక శ్రమిస్తేనే ధాన్యం గింజలు రాలేది. అన్నదాతలైన రైతన్నల నిరంతర శ్రమే పంటపొలాల్లో మొలకలెత్తుతుంది. అందరికీ అన్నం పెట్టేది ఆ గింజలే. అయితే, ఇక్కడ మాత్రం రైతన్నకు ఎలాంటి గిట్టుబాటు ధరలూ ఉండవు. పంటచేలల్లో అత్యంత తక్కువ ధరతో పంటలు కొనుగోలు చేసేసి, రైతన్నలకు టోపీ పెట్టేసి, మార్కెట్లో ఎంత వీలైతే అంత ఎక్కువ ధరకు ఆ పంటను అమ్మేసుకోవడం..అదొక వ్యాపారం. పంటచేలో ఉత్పత్తులు, మార్కెట్లోకి వస్తే వ్యాపారవస్తువులైపోతాయి. దళారులు, వ్యాపారులు రైతులను బురిడీ కొట్టించి పంటలను కొనుగోలు చేసుకుపోవడం అనాదిగా వస్తున్నదే. దీనికి అంతెక్కడ?.. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడం లేదు. బక్కచిక్కిన బడుగు రైతులు పంటలు పండించుకోవడమే ఒక పెద్ద యాతనగా మారిన నేటి రోజుల్లో పొలం దున్నుకోవడం, విత్తనాలు తెచ్చుకోవడం, నాట్లేసుకోవడం, పంటలు పండేదాకా ఆకాశం కేసి ఆశగా చూస్తూనే ఉండడం, ఈలోగా ఏ అకాల వర్షాలో, మాయదారి వరదలో వచ్చి పంటల్ని ముంచేయడం, తెచ్చుకున్న అప్పులు కాస్తా పెరిగిపోయి, జీవితాలు సాగక చివరికి.. ఆత్మహత్యల దారి పట్టడం.. ఇది కూడా ఎంతోకాలంగా వస్తున్నదే. దేశానికి వెన్నెముక రైతులేనని ఒకవైపు పొగుడుతూనే, మరోవైపు వారికి ఎలాంటి చేయూతను అందివ్వక నిర్లిప్తంగా వ్యవహరిస్తుండడం వల్లనే రైతులు సేద్యంపై విరక్తి పెంచుకుంటున్నారు. రైతులను ఆదుకునేందుకు అటు కేంద్రం నుంచి ఇటు రాష్ట్రం నుంచి అనేకానేక పథకాలున్నా అవి రకరకాల నిబంధనలతో ఉండడం వల్ల అసలైన నిరుపేద, బడుగు బలహీనవర్గాల రైతులకు అందడమే లేదన్నది బహిరంగ రహస్యమే. ఈ కష్టాలన్నీ చాలవన్నట్లు మరోవైపు కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నాశిరకం పురుగుమందులు ఇలాంటివన్నీ రైతును నష్టాల పాలుచేసేందుకు నిత్యం ఎదురుచూస్తూనే ఉంటాయి.

రైతు ఎంతో కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇప్పించాలంటూ రైతులు ఎంతోకాలం నుంచి కోరుకుంటున్నా ప్రభుత్వాల నుంచి ఆశించిన స్పందన ఉండడం లేదు. దేశవ్యాప్తంగా రైతన్నలకు ఇదొక శాపం. సరైన గిట్టుబాటు ధరలు లేక, వ్యవసాయం అప్పులమయంగా మారి కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలో నిత్యం నానా బాధలు పడుతున్నారు. కష్టపడి పంటలు పండించుకున్నా ఆశించిన ఫలింపు లేక, ఫలింపు వచ్చినా అనుకున్న ధరలు లేక దిగాలుపడిపోతున్నారు. అన్ని ఆటుపోట్లను, ప్రకృతి విపత్తులను దాటుకునివచ్చినా, చివరికి ఇక ఎటూ తప్పించుకోలేరంటూ దళారులు వికటాట్టహాసం చేస్తుంటారు. దళారుల మాయాజాలంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతూనే ఉన్నారు. వ్యవసాయం కుదేలైపోయి, రైతన్నలు దిగాలైపోయి గత రెండు దశాబ్దాల్లో కనీసం మూడు లక్షల మందికిపైగానే పేదరైతులు ఆత్మహత్యల దారి వెతుక్కున్నట్లు అంచనాలు చెప్తూనే ఉన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా పట్టించుకునేవారు లేకపోవడం బాధాకరం. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల పత్తి, మిరప పంటల ధరల తగ్గింపుతో రైతులు కనీసం 6వేల కోట్లకు పైగానే నష్టపోయారని, అదేవిధంగా మిరప ధరలు తగ్గిపోవడంతో కనీసం మూడున్నర వేల కోట్లకు పైగానే రైతులకు నష్టాలు వాటిల్లాయని గణాంకాలు చెప్తున్నాయి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. రైతులకు మద్దతు ధర ఇవ్వాలంటూ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో రైతులు రోడ్లెక్కి అరిచినా ప్రయోజనం శూన్యం. దేశవ్యాప్తంగా రైతులకు కనీస మద్దతు ధర ఉండాలని, లేకుంటే రైతుల కష్టాల నుంచి గట్టెక్కలేరని అనేక కమిటీలు సూచించినా వినేవారెవరు?.. రైతు సంక్షేమమే దేశ సౌభాగ్యమని, రైతు హాయిగా ఉంటేనే వ్యవసాయానికి మనుగడ ఉంటుందని డా.స్వామినాధన్ సూచించినా ఎవరూ చెవికెక్కించుకోవడం లేదు. సరికదా అమానవీయంగా, అమానుషంగా పంటల ధరలను తగ్గించివేస్తుండడం ఇంకా దారుణం. దేశంలో దాదాపు 30 కోట్ల మంది రైతులు, వ్యవసాయంపై ఆధారపడిన వారు, ఇంకా లెక్కకు మించిన రైతు కుటుంబాల వారు ఉన్నారు. వారందరి సంక్షేమం చూడాల్సిన గురుతర బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది. అయితే, రైతులకు అందని పథకాలు పెట్టి, ఇవ్వాల్సిన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా, ఎప్పటికప్పుడు లేనిపోని హామీలతో కాలయాపన చేసుకుంటూపోతే చివరికి వ్యవసాయం కూడా దిక్కులేనిదైపోతుంది. వ్యవసాయమే లేకుంటే దేశం ఏమైపోవాలి?.. అందుకే, రైతు కన్నీరు పెట్టకుండా చూసుకోవాలి. వారికి ఏ కష్టాలు, నష్టాలు లేకుండా వారిని కలకాలం చల్లగా చూసుకోవడం అందరి బాధ్యత ముఖ్యంగా ప్రభుత్వాలు, పాలకులు అందుకు కంకణబద్ధులు కావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా పంటలు సక్రమంగా పండేందుకు ఉన్న అన్నిరకాల వనరులను పటిష్టవంతం చేయాల్సి ఉంది. రైతుకు ప్రాణప్రదమైన గిట్టుబాటు ధరలను సక్రమమైన పద్ధతిలో సత్వరం సరికొత్తగా రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వేదంతో చేసే సేద్యం.. చివరికి స్వేదాన్నే మిగిలిస్తే రైతన్నలు ఇక ఎలా బతకాలి?... వ్యవసాయ రంగంలో ఇకనైనా రైతు భద్రతకు, రైతు సంక్షేమానికి కొంగ్రొత్త విధానాలను ప్రవేశపెట్టి, చిత్తశుద్ధితో కార్యాచరణ పథకాలను అమలుచేయడమే తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వాలు గుర్తించాలి. భారతదేశం సౌభాగ్యవంతమైన దేశం. ఆ సౌభాగ్యం వీడిపోకుండా... తన వెన్నెముకతో ఎల్లకాలం నిలబెట్టేది సాక్షాత్తూ అన్నదాతే. అందుకే, అన్నదాతలు దేశసౌభాగ్య ప్రదాతలు. వారికి కష్టకాలం రాకూడదు. రైతన్నలు కన్నీరు పెట్టుకోకుండా, వారికి అన్నివిధాలా చేయూతను అందించే పవిత్రమైన బాధ్యతను ఎట్టిపరిస్థితుల్లోనూ పాలకులు, ప్రభుత్వాలు విస్మరించకూడదు.

# భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్



నెల్లూరుజిల్లాలో ఈ నెల 25న క్రైస్తవులు క్రిస్టమస్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంగురంగుల విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ప్రార్ధనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయా చర్చీలలో బోధకులు సువార్త సందేశాన్ని అందించారు. భక్తులు బృందంగా క్రీస్తు గీతాలను ఆలపించారు. లోకరక్షకుడి జననాన్ని కొనియాడుతూ ఈనెల 24వతేదీ ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రార్ధనలు చేశారు. లోకాన్ని కాపాడేందుకు ఏసు జనియించెనంటూ చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. విఆర్‌సి సెంటర్‌లోని బాప్టిస్టు చర్చి డౌనీ హాల్లో చీఫ్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జి.మనోహర్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ ఆరాధనలు నిర్వహించారు. సంతపేటలోని సెయింట్ జోసఫ్స్ కెథడ్రిల్ చర్చిలో నెల్లూరు పీఠాధిపతులు మోజెస్ డి.ప్రకాశం ఆధ్వర్యంలో ఉదయం దివ్య బలిపూజ సమర్పించారు. మూలాపేట బట్వాడిపాలెంలోని ది తెలుగు సెకండ్ బాప్టిస్ట్ చర్చిలో రెవరెండ్ వై.సుధాకర్, ఆత్మకూరు బస్టాండ్ వద్దనున్న ది లోన్ స్టార్ తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి రెవరెండ్ కంచర్ల ప్రభుదాస్ క్రిస్టమస్ సందేశం ఇచ్చారు. పొదలకూరురోడ్డులోని ది సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాన్ని మేజర్ కె.పెరుమాళ్ళు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నెల్లూరు సంతపేటలోని సెయింట్ జోసెఫ్స్ కెథడ్రిల్ చర్చిలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, టిడిపి నగర ఇన్‌ఛార్జ్ ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించి పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు.



**వైభవంగా సప్రం ఊరేగింపు:** సంతపేటలోని సెయింట్ జోసెఫ్స్ కెథడ్రిల్ చర్చిలో బాల ఏసు నగరోత్సవాన్ని బిషప్ మోజస్ డి.ప్రకాశం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ రాత్రి వైభవంగా నిర్వహించారు. నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్ యాదవ్ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. బాలఏసును దర్శించుకున్నారు. సప్రం ఊరేగింపు చర్చి నుండి బయలుదేరి సంతపేట నాలుగు కాళ్ళ మండపం మీదుగా సంతపేట సెంటర్, కపాడిపాళెం మీదుగా చర్చి వద్దకు చేరుకుంది. కులమతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలఏసు ఊరేగింపును వీక్షించారు.

## మతప్రచారాలు అరికట్టాలి

దేశంలో మతప్రచారాలను పూర్తిగా అరికట్టాలి. అది ఏ మతమైనా సరే! భక్తిని ఇంటికి, ఒంటికి, మందిరానికి మాత్రమే పరిమితం చేసుకోవాలి. మతప్రచారాల వల్ల గ్రామాలలో లేనిపోని సమస్యలు వస్తున్నాయి. గొడవలు జరుగుతున్నాయి. ఎవరి ఇష్టం వచ్చిన దేవుడిని వాళ్ళు కొలుస్తారు. మా దేవుడినే కొలవండంటూ ఇంకొకరిని బలవంతం చేయడమెందుకు? ఈ మత ప్రచారాల వల్ల అనవసర కాలయాపన. మత ప్రచారాలు చేసేవాళ్ళు ఆ సమయాన్ని అవినీతికి వ్యతిరేకంగా, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలకు, వ్యాధులపై అవగాహన కల్పించడానికి ప్రచారం చేస్తే ఎంతో బాగుంటుంది కదా! ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలి!

కందుకూరు మల్లిఖార్జునరావు, **నెల్లూరు.**

## ఆంధ్రులను కించపరచడమే!

ప్రపంచ తెలుగుమహాసభలకు సాటి తెలుగు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పిలవకపోవడం 5కోట్ల ఆంధ్రా ప్రజలను అవమానించడమే! రాజకీయాలెన్ని వున్నా ప్రపంచ తెలుగుమహాసభలనేవి తెలుగు వారందరి పండుగ. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని, దీనిపై ఆంధ్రులకూ హక్కుంది. 5కోట్ల మంది ఆంధ్రులకు ప్రతినిధి అయిన చంద్రబాబును ఆహ్వానించకపోవడం మనల్ని కించపరచడమే.

కోనపనేని వంశీ, **దాచేపల్లి.**

## కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదు

యూపిఏ హయాంలో 2జీ స్పెక్ట్రం స్కాంను పెద్ద భూతంగా చూపించారు. లక్షా70వేల కోట్ల కుంభకోణమన్నారు. ఆనాటి కేంద్రమంత్రులు రాజా, కనిమొళిలపై కేసులు పెట్టి జైలుకు పంపారు. యూపిఏ ప్రభుత్వం పతనంలో 2జీ స్కాంది కూడా కీలకపాత్ర. అలాంటి కేసును సిబిఐ కోర్టు దీనిలో పసలేదంటూ కొట్టిపారేసింది. అంటే ఇక్కడ తప్పు ఎవరిది? రాజా, కనిమొళి నిర్దోషులైనప్పుడు వారిని ఉత్తి పుణ్యానికి జైలుకు పంపించినట్లే కదా! మరి వాళ్ళు మానసికంగా, శారీరకంగా అనుభవించిన శిక్షకు పరిహారమేంటి? అసలు కేసులో పస వుందో లేదో ప్రాథమిక విచారణలోనే తెలుతుంది. అసలు కేసుల్లో నిజం లేదని ముందుగానే తెలిస్తే విచారణ పేరుతో కేసులను ఇంత దూరం లాగడం కూడా దండగ.

సి.వి.హనుమంతురావు, **కావలి.**



# 'నాటా'కు రండి

## విపిఆర్ దంపతులను ఆహ్వానించిన 'నాటా' సభ్యులు



'నాటా' సభలకు విపిఆర్ దంపతులను ఆహ్వానిస్తున్న కొర్శపాటి శ్రీధర్‌రెడ్డి, పక్కన ప్రొ॥ వి.నారాయణరెడ్డి

2018వ సంవత్సరం జూలై 6 నుండి 8వ తేదీ వరకు అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జరుగనున్న నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్(నాటా) మహాసభలకు రావాల్సిందిగా ప్రముఖ సేవా తత్పరుడు, విపిఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులను నాటా బృందం ఆహ్వానించింది. ఈ నెల 23వ తేదీన నెల్లూరులోని ఆయన ఇంటికి నాటా కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కొర్శపాటి శ్రీధర్‌రెడ్డి వెళ్ళి ఆహ్వానపత్రికను అందజేశారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేస్తున్న ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత త్రాగునీరు కార్యక్రమాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని, ప్రవాసభారతీయులలోనూ జన్మభూమి సేవ చేయాలనే స్ఫూర్తిని తీసుకురావడానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదర్శంగా చూపించాలనే ఉద్దేశ్యంతోనే ఆయనను నాటా సభలకు ఆహ్వానించినట్లు కొర్శపాటి శ్రీధర్‌రెడ్డి తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీమతి ప్రశాంతిరెడ్డిలను శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విపిఆర్ ఫౌండేషన్ సి.ఇ.ఓ ఆచార్య వి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# అడ్డం మాట్లాడితే కొట్టడమే!

- ఆత్మకూరులో ఆర్ఐపై దౌర్జన్యం
- అనుచరుడికి అండగా ఆనం
- ఆనంపై ఆగ్రహిస్తున్న అధికార గణం



ఆత్మకూరులో ఆర్ఐపై దాడికి నిరసనగా వెళుతున్న అధికారులు

ఇటీవల ఆత్మకూరు పట్టణంలో అక్రమ నిర్మాణం విషయంలో ఆర్.ఐ జహీర్‌పై తెలుగుదేశం నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఇందూరు వెంకటరమణారెడ్డి చేయి చేసుకున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారుల మీద అధికార పార్టీ నేతల దౌర్జన్యాలు మితిమీరాయి. నెల్లూరుజిల్లాలో ఇటువంటివి పెద్దగా వుండవు. చాలావరకు అధికారులు అధికారపార్టీ నాయకులు సమన్వయంతోనే పనిచేసుకుంటుంటారు. ఈ ప్రశాంతతకు భగ్నం కలిగిస్తూ టీడీపీ నేత రమణారెడ్డి అక్రమనిర్మాణాన్ని అడ్డుకున్నందుకు జహీర్‌ను కొట్టాడు. దీనిపై రెవెన్యూ ఉద్యోగులు భగ్గుమన్నారు. ఆర్ఐ జహీర్ ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో రమణారెడ్డిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు పెట్టారు. 24వ తేదీ రమణారెడ్డిని అరెస్ట్ చేసి జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరు పరచగా ఆయన రిమాండ్‌కు ఆదేశించారు. వెంటనే రమణారెడ్డిని ఆత్మకూరు సబ్‌జైలుకు తరలించారు. తన అనుచరుడు రమణారెడ్డిపై కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఆత్మకూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆనం రామనారాయణరెడ్డి ఆఘమేఘాల మీద ఆత్మకూరు పోలీసుస్టేషన్‌కు చేరుకున్నాడు. ఆర్.ఐపై తమ వాళ్ళు ఇచ్చిన ఫిర్యాదుల ప్రకారం కూడా కేసులు నమోదు చేయాలని ఒత్తిడి తెచ్చాడు. పోలీసులు ఒత్తిడికి తలొగ్గి రామాపురం నరసింహులు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్.ఐ జహీర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఆర్.ఐపై తప్పుడు కేసు ఎలా పెడతారంటూ రెవెన్యూ ఉద్యోగులు మండిపడుతున్నారు. ముఖ్యంగా అధికారులపై దాడి చేసిన తన అనుచరుడిని మందలించకపోగా, అతనికి వత్తాసుపలుకుతూ ఆర్.ఐ మీద తప్పుడు కేసు ఎలా పెట్టిస్తారంటూ మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని రెవెన్యూ ఉద్యోగుల సంఘం సీరియస్‌గానే తీసుకుంది. కొడితే కొట్టించుకుని కామ్‌గా పోకుండా పోలీసుస్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేయడం ఆర్.ఐ చేసిన తప్పుగా తెలుగుదేశం నాయకులు భావించినట్లున్నారు. అధికార పార్టీ నాయకులు కొడితే అధికారులు కొట్టించుకోవాలి... అదీ రూల్ అన్నట్లుగా రాష్ట్రంలో పరిస్థితులున్నాయి. ఏ అధికారి అయినా అడ్డం తిరిగితే ఇలా ఎస్సీఎస్టీ కేసులు పెట్టి సతాయిస్తామని చెప్పకనే చెప్పారు. కాబట్టి అధికారులూ... జర జాగ్రత్త!

# విచిత్రపోరాటం

## బీజేపీ నాయకుల వింత వైఖరి




దుగరాజపట్నం పోర్టు పనులను ప్రారంభించాలని కోరుతూ నెల్లూరులో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

*జిల్లాలో దుగరాజపట్నం పోర్టును నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల బీజేపీ జిల్లా నాయకులు ధర్నాలు గట్రా చేస్తున్నారు. ఇదెలా వుందంటే అన్నం పెట్టాల్సినవాడే అడుక్కుతిన్నట్లుగా వుంది. దుగరాజపట్నం పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలంటూ వీళ్ళు చేస్తున్న డిమాండ్ విచిత్రంగా ఉంది.*

చిన్న ఉదాహరణ తీసుకుందాం. ఒక ఊరిలో బస్సులను ముందుగా నడపాలా? బస్టాండ్‌ను ముందుగా కట్టాలా? ప్రయాణికుల సంఖ్యను బట్టి బస్సులు నడుపుతారు. బస్సుల సంఖ్యను బట్టి బస్టాండ్ కడతారు. నెల్లూరుజిల్లాలో వున్న ఒక్క పోర్టుకే వ్యాపారం లేదు. అనుకున్నన్ని పరిశ్రమలు రాలేదు. వై.యస్. హయాంలో ఐరన్ ఓర్ ఎగుమతి, పవర్ ప్రాజెక్టులకు బొగ్గు దిగుమతి బాగా వుండింది. పరిశ్రమలు బాగా వచ్చాయి. వ్యాపారం ఊపందుకుంటున్న సమయంలో వై.యస్. చనిపోవడం, జిల్లాలో పారిశ్రామిక ప్రగతి ఆగిపోవడం జరిగింది. 41బెర్తులు లక్ష్యంగా మొదలైన కృష్ణపట్నం పోర్టు 13బెర్తుల వద్దే ఆగిపోయింది.

ఎక్కువుగా పోర్టులు కట్టగానే పనైపోదు. పోర్టులో ఎగుమతులు, దిగుమతులకు తగ్గట్లుగా వ్యాపారం ఉండాలి. పరిశ్రమలు రావాలి, మౌలిక వసతులు పెరగాలి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికంగా నెల్లూరుజిల్లాకు ఏం ఒరిగింది. కోస్టల్ కారిడార్ అన్నారు. బకింగ్‌హామ్ కెనాల్ పునరుద్ధరణ ద్వారా జలరవాణాకు మహర్ధశ అన్నారు. సిఇజడ్ అని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చలేదు. ముందు కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సినవి అన్నీ వస్తే ఆ తర్వాత పోర్టు ఒకటి కాదు, రెండు కట్టుకున్నా ఉపయోగముంటుంది.


అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు






# నెల్లూరు కబుర్లు

## సంక్రాంతికి రానున్న ఉపరాష్ట్రపతి



దేశానికి రాజైనా తన తల్లికి బిడ్డే. తన సొంతూరికి పౌరుడే! భారత ఉపరాష్ట్రపతిగా వున్న యం.వెంకయ్య నాయుడుకు కూడా తన ఊరన్నా, తన ఊరిలో పండుగలు జరుపుకోవాలన్నా ఎంతో ఇష్టం. ఆయన ఎంతటి ఉన్నత పదవుల్లో వున్నా సంక్రాంతి పండుగను తన సొంతూరైన చవటపాలెంలో జరుపుకోవడం ఆనవాయితీ. ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా వివిధ హోదాలలో తన సొంతూరులో సంక్రాంతి జరుపుకున్న వెంకయ్యనాయుడు ఈసారి ఉపరాష్ట్రపతి హోదాలో తన సొంతూరులో సంక్రాంతి పండుగ జరుపుకోబోతున్నారు. ఈ నెల 11, 12, 13తేదీలలో ఆయన నెల్లూరుజిల్లా పర్యటనకు వచ్చే అవకాశాలున్నాయి. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జరిగే సంక్రాంతి సంబరాలతో పాటు మరికొన్ని కార్యక్రమాలలో పాల్గొంటారు. వెంకటేశ్వరపురం యాప్‌పాండ్ వద్ద నిర్మిస్తున్న హౌసింగ్ ఫర్ ఆల్ గృహ సముదాయాన్ని ప్రారంభించనున్నారు. ఆయన ఏ తేదీన వస్తాడు, ఎన్ని రోజులు ఇక్కడుంటారన్నది ఇంకా తెలియాల్సివుంది. సంక్రాంతికి ఆయన రావడం అయితే పక్కా!

## చిల్డ్రన్స్ పార్కు రోడ్డులో 'జోష్'




జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

నెల్లూరు, ఆదిత్యనగర్‌లోని చిల్డ్రన్స్ పార్కు రోడ్డులో 'జోష్' బేకరి 4వ బ్రాంచ్‌ను ఈ నెల 24వ తేదీన శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ జిల్లా అధికారప్రతినిధి డాక్టర్ జడ్.శివప్రసాద్, డాక్టర్స్ ఫార్మసీ డైరెక్టర్ చలమయ్యనాయుడు, కొట్టె రామ్మూర్తి, దోర్నల కృష్ణమూర్తి, ఏల్చూరి శ్రీనివాసులు, అంతర్జాతీయ యోగాక్రీడాకారిణి వై.జ్యోష్ణవి, 'జోష్' బేకరీస్ అధినేత వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరపురంలో జనసేన సమావేశం



నెల్లూరు, వెంకటేశ్వరపురంలో ఈ నెల 25న జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ ప్రాంతంలోని సుమారు 50 మంది కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. 54వ డివిజన్ జనసేన కార్యకర్తలు మల్లి శ్రీకాంత్‌యాదవ్, జావీద్, మహేష్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు రాజాయాదవ్ మాట్లాడుతూ, జిల్లాలోని యువత జనసేన పట్ల ఆకర్షితులవుతున్నారని, పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని నచ్చినవారంతా తమతో కలిసివస్తున్నట్లు తెలిపారు. పల్లెపల్లెకు జనసేన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు మునీంద్ర, అబ్దుల్లా, హరీష్‌రెడ్డి, ఇమ్రాన్, వెంకటేష్, జమీర్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్నా బ్యారేజ్‌ను పరిశీలించిన నారాయణ

నెల్లూరులోని పెన్నా బ్యారేజ్ నిర్మాణ పనులను ఈ నెల 22న రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో 65శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నీటి వసతి సమృద్ధిగా ఉన్నప్పుడే సాగు వీలవుతుందన్నారు. దీనిని దృష్టిలో వుంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి అధిక నిధులు కేటాయించి పెండింగ్ ప్రాజెక్ట్‌లు, బ్యారేజీ పనులను పూర్తి చేస్తోందన్నారు. నెల్లూరు పెన్నా, సంగం బ్యారేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రూ.149 కోట్లతో పెన్నా బ్యారేజీ పనులు చేపట్టామని, ఇప్పటివరకు రూ.119కోట్ల పనులు పూర్తయ్యాయన్నారు. రెండు గోడలు, 57గేట్లు పూర్తి చేయాల్సి వుందన్నారు. రూ.122 కోట్ల అంచనాలతో సంగం బ్యారేజీ పనులు ప్రారంభించామని, ఇప్పటికి రూ.96కోట్లు నిధులు విడుదల చేసామన్నారు. ఈ బ్యారేజీ పూర్తయితే 4.5 లక్షల ఎకరాలకు సాగునీరందుతుందని, 2018మార్చిలోపు పనులు పూర్తవుతాయని తెలిపారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, మున్సిపల్ కమిషనర్ ఢిల్లీరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.అనూరాధ, తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్ మురళీనాథ్ రెడ్డి, ఎస్.ఇ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ బదిలీ

నెల్లూరు ఎస్సీ ఎస్టీ సెల్-1 డిఎస్పీ ఇ.శ్రీనివాసులు పోలీసు హెడ్‌క్వార్టర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డిజిపి కార్యాలయంలో ఉన్న కె.శ్రీనివాసాచారిని నియమిస్తూ ఈ నెల 24న డిజిపి ఎన్.సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసాచారి గతంలో నెల్లూరు మహిళా పోలీసుస్టేషన్ డిఎస్పీగా పని చేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో నెల్లూరు ఎస్సీ, ఎస్టీ సెల్-1 డిఎస్పీ శ్రీనివాసులు బదిలీ కాగా ఆయన స్థానంలో శ్రీనివాసాచారి నియమితులయ్యారు.

## వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

### జాయింట్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్



వక్తృత్వ పోటీల్లో విజేతలతో జేసీ ఏఎండి ఇంతియాజ్

జిల్లాలోని వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని, అందుకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ యాక్ట్-1986ను గురించి తగు అవగాహన కల్పించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ అన్నారు. నగరంలోని పూర్వ జడ్పీ భవనంలోని సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీని ఉపయోగించుకుని కొనదలిచిన వస్తువుల వివరాలను ఇంటర్‌నెట్‌లో తెలుసుకోవచ్చన్నారు. కొనుగోలు చేసిన వస్తువులకు విధిగా బిల్లులను పొందాలన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించి ఏదైనా అసౌకర్యం కలిగితే బిల్లు ద్వారా వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరంను ఆశ్రయించవచ్చన్నారు. వినియోగదారుల కోర్టు ద్వారా అనేక కేసుల్లో వినియోగదారులు లబ్ధిపొంది ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి ధర్మారెడ్డి, ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ సాయి, డికెడబ్ల్యు కాలేజీ ప్రిన్సిపాల్ మస్తానయ్య, వినియోగదారుల ఫోరం కో-ఆర్డినేటర్ వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం, పాఠశాల, కళాశాల స్థాయిల్లో జరిగిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

## 12న పద్యసారస్వత పరిషత్ ప్రారంభం

నెల్లూరు నగరంలో పద్యసారస్వత పరిషత్ నూతన శాఖను జనవరి నెల 12వ తేదీన ప్రారంభిస్తున్నట్లు కవులు పోలవరపు లక్ష్మీనరసింహారావు, డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు ఈ నెల 25న ఒక ప్రకటనలో తెలిపారు. పద్యకవులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏసి నగర్‌లోని శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో పరిషత్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9866506405, 9908855294 నంబర్లలో సంప్రదించాలని కోరారు.


## ప్లాస్టిక్ కవర్లపై ప్రసూతివైద్యుల ప్రచారయుద్ధం

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం ఎంత ప్రమాదకరమో వివరిస్తూ ప్రసూతి వైద్యులు చేసిన ప్రచారం ప్రజల్లో చైతన్యం కలిగించేలా వుంది. ఏపి గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న నెల్లూరులోని ప్రముఖ గైనకాలజిస్ట్, సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పల్లెర్డ్డి యశోధర నెల్లూరులోని ఏ.సి కూరగాయల మార్కెట్‌లో క్యారీ బ్యాగులు వాడొద్దంటూ ప్రచారం చేసారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులతో జరిగే అనర్థాలను వివరించారు. నోరులేని మూగజీవాలు ప్లాస్టిక్ కవర్ల వల్ల ప్రాణాలు కోల్పోతున్నాయని చెప్పారు. క్యారీ బ్యాగులు అమ్మవద్దంటూ వ్యాపారులకు, కొనొద్దంటూ వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్చల, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జ్యోతిర్లత, డాక్టర్ నీరజ, డాక్టర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న డాక్టర్ యశోధర

# శ్రీసిటీ సిగలో అత్యున్నత పురస్కారం



శ్రీసిటీకి మరో అరుదైన గౌరవం దక్కింది. హెరాల్డ్ గ్లోబల్, బార్క్ ఆసియా సంస్థల ఆధ్వర్యంలో బ్యాంకాక్ లో జరిగిన గ్లోబల్ బిజినెస్ అవార్డ్స్ కార్యక్రమంలో శ్రీసిటీకి "ప్రిస్టేజియస్ బ్రాండ్స్ ఆఫ్ ఆసియా" అవార్డ్ అందచేశారు. ప్రముఖ అంతర్జాతీయ తయారీ రంగ పరిశ్రమలకు అవసరమైన ప్రపంచశ్రేణి మౌళిక వసతులు కలిగివున్నందుకు శ్రీసిటీని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హెరాల్డ్ గ్లోబల్ మీడియా ఎడిటర్ ఇన్ చీఫ్ సైమిక్ సేన్ మాట్లాడుతూ, మంచి సర్వీసు, ప్రగతి, ఆర్థికవృద్ధిని కనబరచిన 100 సంస్థలను ప్రిస్టేజియస్ బ్రాండ్స్ ఆఫ్ ఆసియా 2017-18 అవార్డులకు ఎంపిక చేశామన్నారు.

బార్క్ ఆసియా నుంచి అవార్డు తీసుకున్నందుకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ఏర్పరిచిన ఉన్నత ప్రమాణాలకు ఈ అవార్డు ఓ గుర్తింపు లాంటిదన్నారు. కాగా, బార్క్(బ్రాండ్ అడ్వర్టైజింగ్ రీసర్చ్ & కన్సల్టింగ్) ఆసియా స్వతంత్ర సంస్థ ఆసియాలోని 14 దేశాలలో నిర్వహించిన లోతైన సర్వే, రీసెర్చ్ అనంతరం వంద సంస్థలను ఈ అవార్డులకు ఎంపిక చేశారు.

శ్రీసిటీతో పాటు హోండా, టొయాటో, కెనాన్, సోనీ, పానాసోనిక్, తోషిబా, హుండాయ్, ఎల్ జి, సింగపూర్ ఎయిర్ లైన్స్, పార్లే, ఐసిఐసిఐ బ్యాంకు మరికొన్ని సంస్థలకు ఈ అవార్డు దక్కడం విశేషం.

# బ్రహ్మాండంగా పండుగ ఏర్పాట్లు



పక్షుల పండుగ ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు

పక్షుల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో పక్షుల పండుగకు చేపట్టిన పనులను ఆయన సమీక్షించి మాట్లాడుతూ కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఈవెంట్ మేనేజర్‌కు సూచించారు. ప్రభుత్వం పక్షుల పండుగ నిర్వహణకు 3కోట్లు విడుదల చేసిందనందున ఏర్పాట్లు ఘనంగా ఉండాలని, పండగ నిర్వహించే జనవరి 7, 8, 9తేదీలలో సాంస్కృతిక కార్యక్రమాలు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా వుండాలని స్పష్టం చేశారు. మంత్రులు పొంగూరు నారాయణ, అఖిలప్రియల చొరవతో పక్షుల పండుగను ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. ప్రచార కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని, కనీసం 100 హోర్డింగ్స్‌ను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 వెంకటసుబ్బారెడ్డి, టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ జయప్రకాష్, విబ్రి మీడియా ప్రతినిధి మోహన్, ఎపిటిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# తాగితే విషజ్వరం తాకితే చర్మరోగం

## - ఎమ్మెల్యే కోటంరెడ్డి ఎదుట ప్రజల ఆవేదన

ఈ కలుషిత నీళ్ళను ఎలా తాగాలి?.. తాగితే విషజ్వరాలు తప్పవు.. స్నానాలు చేసినా చర్మవ్యాధులు తథ్యం.. అంటూ నెల్లూరు రూరల్‌లోని 34వ డివిజన్‌లో ఉన్న వెంగళరావునగర్ ప్రజలు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నెల 25వ తేదీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజాబాటలో భాగంగా 87వరోజున ఆ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఆయనకు తమ సమస్యలను విన్నవించారు. కుళాయిల్లో వస్తున్న కలుషిత నీటిని చూపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఈ సమస్యలు పరిష్కరించేందుకు తాను అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. పొదలకూరురోడ్డు, వెంగళరావునగర్, వేదాయపాళెం తదితర ప్రాంతాల్లో ప్రజలకు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నీళ్ళు సరఫరా అవుతున్నాయని, ఈ నీరంతా కలుషితమై ఉందని, తాగేందుకు కాదు కదా.. కనీసం స్నానం చేసేందుకు కూడా పనికి రావని అన్నారు. అధికారులకు ఈ విషయం తెలియజేస్తామని, ప్రజలకు కలుషితనీరు సరఫరా చేస్తే ఊరుకునేది లేదని, ఈ నీటి సమస్యను తీర్చేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

# ఉత్సాహంగా... దక్షిణాంధ్ర షటిల్ టోర్నమెంట్



షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న మంత్రి పి.నారాయణ, టి.జి.భరత్

ఈ నెల 24వ తేదీన నెల్లూరులోని ఏ.సి సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో కోట శివరామయ్య మెమోరియల్ దక్షిణాంధ్ర ఆర్యవైశ్య (నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కర్నూలు, చిత్తూరు, కడప, అనంతపురం) షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. స్వర్గీయ కోట శివరామయ్య కుమారుడు, సింహపురి గ్లాస్ అండ్ ప్లైవుడ్స్ అధినేత కోట రమేష్‌బాబు గత కొన్నేళ్ళుగా తన తండ్రి జ్ఞాపకార్థంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది దక్షిణాంధ్ర స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పోటీలకు ఆరు జిల్లాల నుండి 140 జట్లు వచ్చాయి. మొత్తం 9కోర్టులలో ఈ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఆరోజు ఉదయం పోటీలను నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్, డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాసయాదవ్, డాక్టర్ జడ్.శివప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తమ తండ్రి స్మారకంగా దక్షిణాంధ్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీ లను నిర్వహించడం ఒక గొప్ప ప్రయత్నమని, ఇందుకు కోట సోదరులను అభినందిస్తున్నానని చెప్పారు. ఆరోజు సాయంత్రం వరకు హోరాహోరీగా జరిగిన పోటీలలో తెనాలికి చెందిన జితేంద్ర జట్టు ప్రథమస్థానాన్ని, డిప్యూటీమేయర్ ముక్కాల ద్వారకానాథ్ జట్టు ద్వితీయ స్థానాన్ని, బద్వేలుకు చెందిన రామయ్య జట్టు మూడవ స్థానాన్ని, నెల్లూరుకు చెందిన జి.వి.శ్రీకాంత్ జట్టు నాల్గవ స్థానాన్ని గెలుచుకున్నాయి. రాత్రి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ విచ్చేసి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో కోట గురుబ్రహ్మం, కోట సత్యనారాయణ, కోట సూర్యనారాయణ, ఆర్గనైజర్లు సి.వి.శరణ్‌కుమార్, జి.వి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వోద్యోగులు శాశ్వత ప్రజాసేవకులు



ప్రభుత్వ ఉద్యోగులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

## గూడూరు డివిజన్ వార్తలు

ప్రభుత్వోద్యోగులు శాశ్వత ప్రజా సేవకులుగా మెలగాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు పసుపులేటి మునిరాజా, కార్యదర్శి బాల కృష్ణరాజు అన్నారు. రాజకీయ భావజాలాలకు అతీతంగా, కార్య నిర్వాహకవర్గం చేసే చట్టాలను ప్రభుత్వోద్యోగులు చిత్తశుద్ధితో అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉద్యోగులే వారధులని ఆయన అభివర్ణించారు. ప్రజోపయోగ శాఖలలో క్షేత్రస్థాయిలో విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న చిరు ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ రోటరీక్లబ్ ప్రతి సంవత్సరం అందించే వొకేషనల్ అవార్డుల ప్రదానోత్సవంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ బి.సుమతి, హెడ్‌కానిస్టేబుల్ సి.హెచ్. శ్రీనివాసులు, అసిస్టెంట్ లైన్‌మెన్ వి.చిరంజీవి, హెల్త్‌వర్కర్ ఎ.అమరకుమారిలను రొటేరియన్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్లు పి.జానకిరామిరెడ్డి, బి.దశరథరామిరెడ్డి, బి.హనుమంతరావు, కె.సుందరరామిరెడ్డి, ఎం.సి.మల్లయ్య, కె.మునిగిరీష్, బి.శ్యాంసుందర్‌రావు, ఎఎస్ఎన్ రాజు, పి.హరిప్రసాద్, పి.వి.కృష్ణయ్య, ఎస్.వి.నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో వాహనాలు నడపొద్దు

సమాజం శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు బాగుండాలని కొంతమంది కోరుకుంటారని, అటువంటివారు సైకిల్‌యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని గూడూరు డిఎస్పీ రాంబాబు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపకండి అని ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు సుదర్శన్ ఆటోస్టాండ్ (ఎస్ఎఎస్) యూనియన్ నాయకులు ఐఎస్ ఖాజా ఆధ్వర్యంలో తిరుపతి నుంచి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్రలో భాగంగా ఇటీవల గూడూరు పట్టణానికి చేరుకున్నారు. ముందుగా యాత్రలో వచ్చిన నాయకులకు గూడూరు రైల్వేస్టేషన్‌లో ఆటో యూనియన్ నాయకులు రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ రాంబాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యాత్ర చేస్తున్న వారిని చూసి గర్వపడాలని తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతు


ఆటో యూనియన్ నాయకులను అభినందిస్తున్న డిఎస్పీ రాంబాబు, సి.ఐలు సుబ్బారావు, అక్కేశ్వరరావు

న్నారని తెలిపారు. యాత్ర చేస్తున్న వారికి డిఎస్పీ ఆధ్వర్యంలో పలువురు రూ.2వేలు నగదు, పండ్లు, కూరగాయలు, వాటర్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐలు సుబ్బారావు, అక్కేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.


గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బుధవారం జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ సబ్సిడి రుణం లబ్దిదారుల స్పెషల్ గ్రీవెన్స్ సెల్‌లో లబ్దిదారుల సమస్యలను తెలుసుకుని బ్యాంకర్లు, అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలుపుతున్న జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు. పక్కన ఆర్డీవో అరుణ్‌బాబు, ఎమ్మెల్యే సునీల్.

# క్రిస్టమస్ ప్రత్యేక ప్రార్ధనలు

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎస్ఏఎల్‌సి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తొలుత కేక్ కోసి అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి సత్కరించారు.


బత్తిని విజయకుమార్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే సునీల్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు అందరికీ మార్గదర్శకుడని, ప్రతిఒక్కరూ శాంతి సహనంతో జీవనం సాగించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలను చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు బత్తిని విజయకుమార్, జాన్‌ప్రభాకర్, మనోహర్, దిలీప్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని చర్చిలు, ప్రార్ధనా మందిరాల్లో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.




స్మృత్యంజలి

ఆత్మీయానుబంధాలను మాకు పంచి
చెదరని మీ చిరునవ్వును మాకు మిగిల్చి
మీరు మాకు దూరమై పన్నెండేళ్ళు గడవనున్నాయి.

మరపురాని మీ మధురస్మృతులతో...

డా॥ సి.మధుసూదనరెడ్డి
జననం: 04.11.1950 మరణం: 31.12.2005

తల్లి : చిట్టమూరు అనసూయమ్మ
భార్య : డాక్టర్ చిట్టమూరు భారతి
కుమారుడు : చిట్టమూరు లోహిత్
కుమార్తె : చిట్టమూరు ప్రణీత
చెల్లెలు : నిర్మల
అల్లుడు : అరవింద్ దినకర్
బావ : డా॥ సి.యం.కె.రెడ్డి
మరియు కుటుంబసభ్యులు

శ్రీను గల్పిక

# ఇజ్రాయిల్-పాలస్తీనా సమస్యకు చెక్‌పెట్టిన ఆనం

అది కాకులు దూరని కారడవి... వన్యమృగాలను వేటాడుతూ అవంతి రాజ్యం యువరాణి చంద్రసేన(అనుష్క) రథంపై అక్కడకు వచ్చింది. ఎంతో అందాల రాశి, చూపులను అట్టే కట్టిపడేసే సౌందర్యం ఆమెది. అంతలో పెద్ద దొంగల ముఠా గుర్రాలపై వచ్చి ఆమెను చుట్టుముట్టింది. ఆ ముఠా నాయకుడు అందాల చంద్రసేన(అనుష్క)పై కన్నేసాడు. ఎలాగైనా ఆమెను వశపరుచుకోవాలనుకున్నాడు. టపా టపా నాలుగు బాణాలేసి ఆమె అంగరక్షకులను హతమార్చాడు. ఆమెను నిరాయుధురాలిగా మార్చాడు. ఆమెను సమీపించి ఆమె చేయిని గట్టిగా పట్టుకున్నాడు. ఆమెను పక్కనే వున్న పొదల్లోకి లాక్కెళ్లే ప్రయత్నం చేస్తుండగా, ఎక్కడి నుండో ఓ బాణం రివ్వున దూసుకొచ్చి బందిపోటు ముఠా నాయకుడి తలలో దిగింది. అంతే అతను చంద్రసేన(అనుష్క) చేయి వదిలి కుప్పకూలాడు. ఆ సంఘటనతో హతాశులైన మిగతా బందిపోటులు బాణం దూసుకొచ్చిన వైపు చూసారు. ఓ నల్లటి గుర్రం... దానిపై నల్లటి దుస్తులు, కళ్ళకు నల్లద్దాలు పెట్టిన విజయేంద్ర బాహుబలి(వివేకా) టపాటపా బాణాలు వదులుకుంటూ వారిని సమీపించాడు. రావడంతోనే చంద్రసేన(అనుష్క)కు అడ్డంగా నిలబడి బంది పోట్లతో పోరాటం మొదలుపెట్టాడు. తాను బాణాలు వేయడమే కాక చంద్రసేన(అనుష్క) చేత కూడా ఒకేసారి ధనుస్సును ఎక్కుపెట్టించి మూడేసి బాణాలు వేయించసాగాడు. అలా ఇద్దరూ కలిసి మెలిసి బాణాలు వదిలేటప్పుడే ఇరువురి చూపులు కలిసాయి. అలా చూపులు కలిసే కొద్ది రెట్టించిన ఉత్సాహంతో బాణాలు వేయడంతో పది నిముషాలకే దొంగల ముఠా పూర్తిగా హతమైంది. తన మాన ప్రాణాలు రక్షించినందుకు చంద్రసేన(అనుష్క) విజయేంద్ర బాహుబలి(వివేకా) వైపు ప్రేమగా, అభిమానంగా, ఆప్యాయంగా, అనురాగంగా, ఆరాధనతో చూసింది. జగదేక వీరుడా.... ఈ యువరాణి ఇక నీ సొంతం... ఈ రాణిని, ఈ రాజ్యాన్ని ఇక నువ్వే ఏలుకో అని చెప్పి చేయి చాచింది. విజయేంద్ర బాహుబలి(వివేకా) ఆమె చేయిని అందుకోబుతుండగా టంగ్ టంగ్... అంటూ గంట మోగిన శబ్దం.

ఆ శబ్దానికి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు స్టైల్ ఆఫ్ సింహపురి, మాజీఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి(66). ఒక్క నిమిషం పాటు ఆయన ఎక్కడున్నాడో ఆయనకే అర్థం కాలేదు. తీరాచూస్తే ఏ.సి సెంటర్‌లోని తన ఇంట్లో, తన బెడ్‌రూంలో తన బెడ్‌పైనే ఉన్నాడు. చంద్రసేన, బందిపోట్లు రావడం, తాను వారితో ఫైట్ చేయడం... ఈ సీన్లన్నీ కల అని గ్రహించేసరికి మనిషిని బాగా నీరసం ఆవహించేసింది. ఛ...ఛ... మంచికల... కంప్లీట్ కాకుండానే బ్రేక్ పడింది. కంటిన్యూ అయ్యుంటే ఇంకేం జరిగివుండేదో అని బాధపడుతుండగా... నాయనా, వివేకా అనే పిలుపు వినిపించింది. ఎవరూ, చీకటిలో కనిపించడం లేదని వివేకా అడిగాడు. నేను నీ ఎదురుగానే వున్నాను నాయనా, నువ్వు కళ్లకు పెట్టుకున్న నల్లద్దాలు తీస్తే నేను కనపడతాను అని ఆ కంఠం చెప్పింది. రాత్రి పడుకునేటప్పుడు కళ్లకున్న నల్లద్దాలు తీయడం మరచిపోయిన సంగతి వివేకాకు అప్పుడు గుర్తొచ్చింది. వెంటనే నల్లద్దాలు తీసాడు. అంతే ఆయన కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఎదురుగా ప్రకాశవంతంగా వెలిగిపోతూ జీసెస్... స్వామీ, ఏమి నా భాగ్యమూ... గంట కొట్టి నా కలకు భంగం కలిగించింది మీరేనా... మీరని తెలియక ఏవేవో తిట్టుకున్నాను, నన్ను క్షమించండి, అయినా మీరేంటి స్వామీ ఇలా మెసేజ్ లేకుండా వచ్చేసారు. మామూలుగా శివుడు, బ్రహ్మ లాంటి వాళ్ళు ప్రత్యక్షం కావాలంటే ఏళ్ల తరబడి తపస్సు చేయాలి, మీరేంటి అప్లికేషన్ పెట్టకుండానే ప్రత్యక్షమయ్యారని అడిగాడు. పరిస్థితులను బట్టి, ప్రాంతాలను బట్టి దేవుళ్లకు విధివిధానాలుంటాయి, వాటిని మేం ఫాలో అవుతుంటాం... అయినా నీకు గ్రేడ్-1 భక్తుడి హోదా ఇచ్చి వున్నాం, నీ దగ్గర మేం ఎప్పుడంటే అప్పుడు ప్రత్యక్షం కావచ్చు. ఈరోజు క్రిస్మస్... నాకెందుకో ముందుగా నిన్ను చూడాలనిపించింది. అందుకే వచ్చానన్నాడు జీసెస్. అందుకు వివేకా... వస్తే వచ్చారు, ఇంకో పది నిముషాలు లేటుగా వచ్చివుంటే నాకొస్తున్న కల కంప్లీట్ అయ్యుండేది... నేను మళ్లీ నిద్రపోయినా అలాంటి కల రాదుకదా స్వామి... భలే కలను చెడగొట్టారు ప్రభు అని నవ్వుతూ అన్నాడు. తర్వాత జీసెస్ వుండి... నాయనా, నాకొక సమస్య వచ్చింది, నువ్వే పరిష్కారం చూపాలి అని అడిగాడు. ఏంటో చెప్పు స్వామి అని వివేకా అడిగాడు. ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య జెరూసలేం వివాదం నడుస్తోంది కదా... ఇరు దేశాల వాళ్ళు ఆ నగరం మాదంటే మాదని కొట్టుకుంటున్నారు. ఇటీవల ట్రంప్ కూడా జెరూసలేంను ఇజ్రాయిల్ దేశంలో వున్న నగరంగా గుర్తిస్తున్నట్లు ప్రకటించాడు. ఇది అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. దీనివల్ల అక్కడ మరింత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దేవుడు పేరుతో మారణహోమాలు, రక్తపాతం జరుగకూడదు. ఆ నగరం అందరిదీ... అన్ని మతాల వారికి పవిత్రమైన నగరం. ఆ నగరం కోసం యుద్ధాలు, రక్తపాతాలు జరుగకూడదు. నువ్వే ఏదన్నా మార్గం చూడాలి అని కోరాడు. అప్పుడు వివేకా... నువ్వు చర్చి కెళ్లి తలక్రింద డన్‌లప్ దిండు పెట్టుకుని హాయిగా నిద్రపో ప్రభు... నీ సమస్యను నేను పరిష్కరిస్తా... అని హామీ ఇచ్చాడు. జీసెస్ సంతోషంతో అక్కడ నుండి మాయమయ్యాడు.

★★★★★

రాత్రి 10గంటలయ్యింది. వివేకా బెడ్ మీద అటు ఇటు పొర్లాడుతూ నిద్ర పోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. నిద్రపడితే బ్యాలెన్స్ కల వస్తుందేమోనని ఆశ... ఎంతకీ నిద్రపడితే కదా... అప్పుడే గంటలు మోగాయి, వెంటనే జీసెస్ అక్కడ ప్రత్యక్షమయ్యాడు. వివేకా ఆయనకు నమస్కరించాడు. థ్యాంక్స్ వివేకా అని జీసెస్ అన్నాడు. దానికి వివేకా... మేమంతా మీకు ఋణపడి వుంటుంటాం... అలాంటిది ఈ అల్పమానవుడికి మీరు థ్యాంక్స్ చెప్పడమేంటి అని అన్నాడు. జెరూసలేం సమస్యను బాగా పరిష్కరించావు. ఇప్పుడెవరూ ఈ సిటీ మాకు కావాలని అడగడం లేదు. కాకపోతే అక్కడ ఏవో వింత జీవులు కరుస్తూ ప్రజలు భయాందోళనలతో బ్రతుకుతున్నారు. ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాలు ఆ వింత జీవుల పైనే దృష్టిపెట్టి అవేవో కనుక్కునేందుకు పరిశోధనలు చేస్తున్నాయి. ఇంతకీ ఏం చేసావు నాయనా అని అడిగాడు. ఏం లేదు ప్రభు... మా నెల్లూరు ముదురుదోమలు 4 టన్నులు తీసుకెళ్లి జెరూసలేంలో వదిలాను, ఇక ఇజ్రాయిల్, పాలస్తీనాలు ఒకరితో ఒకరు యుద్ధం చేసుకోవడం ఉండదు. భూమి అంతమయ్యే వరకు ఈ రెండు దేశాలు కలిసి వాటితో యుద్ధం చేస్తూండాల్సిందే అని వివేకా చెప్పాడు. ఔరా... ఏం తెలివి అంటూ జీసెస్ ముక్కు మీద వేలేసుకున్నాడు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

శుభకార్యాలను నిర్ణయం చేస్తారు. దూరప్రయాణాలను నిర్ణయం చేస్తారు. రావలసిన బాకీలు కొంత లభించగలవు. ముఖ్యపనులను బాధ్యతలను ఇతరులకు అప్పగించవద్దు. విద్యార్థులు బాగా కష్టపడాలి. వర్కర్ల సమస్యలు యజమానులకు ఉంటాయి. ఉపాధి పథకాలు సంతృప్తికరం. డబ్బుకు ఇబ్బంది లేకుండా వృత్తి వ్యాపారాలు బలపడి ఆదాయం పెరుగుతుంది.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్శ1, 2పాదాలు

గౌరవమర్యాదలు బాగుండి, సభలు సమావేశాల నిర్వహణలో ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగులకు పని భారం పెరిగినా అధికారుల ఆదరణ బాగుంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. ప్రముఖుల పరిచయాలు, శుభకార్యాలు నిర్ణయం కావడం జరుగుతుంది. మీ సలహాలు సూచనలు ఇతరులకు ఉపయోగపడతాయి. అనుకున్న పనులు సవ్యంగా జరుగుతాయి.

## మిథునం



మృగశిర్శ 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

వాణిజ్య ఒప్పందాలకు అవకాశాలు వస్తాయి. ఉద్యోగులు అధికారులతో పబ్లిక్‌తో జాగ్రత్తగా మెలగండి. విద్యా ప్రగతి బాగుంటుంది. బిల్డర్లు, కాంట్రాక్టర్లకు ప్రభుత్వం వల్ల సమస్యలుండగలవు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆరోగ్యము బాగుండును. ఆదాయ వ్యయాలు సరిపోతుంటాయి. వృత్తి వ్యాపార వృద్ధికి మీ ప్రయత్నాలు అనుకూలమై ఆదాయం పెరుగుతుంది.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

పిల్లల వల్ల సమస్యలు కొద్దిగా ఉంటాయి. వస్తు వాహన గృహ రిపేర్లుంటాయి. ఆర్థిక ఒప్పందాలు కుదరడం, ఋణాలు లభించడం జరుగుతుంది. కొన్ని విషయాలలో కుటుంబసభ్యులతో రాజీపడవలసి వస్తుంది. శరీరానికి గాయాలు తగలకుండా జాగ్రత్తపడాలి. విద్యా ప్రగతి బాగుంటుంది. ఆర్థిక స్థితి క్రమంగా మెరుగు కాగలదు. అనుకున్న పనులు హడావిడిగా జరుపుతారు.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

కళాక్రీడా సాంకేతిక రంగాల వారికి అవకాశాలు బాగుంటాయి. దూరప్రయాణాలుంటాయి. టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్య లోపం కలుగకుండా జాగ్రత్తపడాలి. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. వస్తువులు, కాగితాలు భద్రపరచుకొనండి. ప్రముఖులను కలుసుకొంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి విస్తరణ జరుపుతారు. ఆదాయం పెరుగుతుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

కొత్త కాంట్రాక్టు లీజులు లభించగలవు. శుభకార్య ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతాయి. దూరప్రయాణాలుంటాయి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. రావలసిన బాకీలు నిలబడిపోతాయి. విద్యావృద్ధి బాగుంటుంది. మీ సమర్థతకు గుర్తింపు గౌరవాలు బాగుంటాయి. ఉద్యోగులకు అధికారుల ఆదరణ బాగుంటుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 29.12.2017 నుండి
తేది. 4.1.2018 వరకు

ఈ వారం మేష వృషభ మిథున కర్కాటక రాశులలో చంద్రుడు, కర్కాటకంలో రాహువు, తులలో కుజ గురువులు, వృశ్చికంలో బుధుడు, ధనుస్సులో శని రవి శుక్రులు, మకరంలో కేతువు సంచరిస్తారు.

**పంచాంగము**

తేది 29 శుక్రవారము ముక్కోటి ఏకాదశి. తేది 1.1.2018 సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాది. శుక్రమౌఢ్యమి జరుగుచున్నది.

**పుష్య మాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 29 | శుక్ర | ఏకాదశి | సా॥గం.5.34వ॥ |
| తేది. 30 | శని | ద్వాదశి | సా॥ గం.3.44వ॥ |
| తేది. 31 | ఆది | త్రయోదశి | ప॥ గం.1.38వ॥ |
| తేది. 1 | సోమ | చతుర్దశి | ప॥ గం.11.23వ॥ |
| తేది. 2 | మంగళ | పూర్ణిమ | ఉ॥ గం. 9.03వ॥ |

**పుష్య మాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది.3 | బుధ | పాడ్యమి | ఉ॥ గం.6.01వ॥ |
| | పిదప | విదియ | రా॥గం.4.28వ॥ |
| తేది.4 | గురు | తదియ | రా॥ గం.2.24వ॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

శుభకార్య ప్రయత్నాలు ఫలించవచ్చును. అనుకోని ప్రయాణాలుంటాయి. సభలు సమావేశములందు ప్రముఖంగా పాల్గొంటారు. అధికారులకు బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది. మీవి కాని విషయాలలో జోక్యం వద్దు. ఆరోగ్యం ఫరవాలేదు. సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలరు. వృత్తి వ్యాపారాలు వేగం పుంజుకొంటాయి.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఉద్యోగులకు గుర్తింపు గౌరవాలు, అధికారుల ఆదరణ బాగుంటుంది. కోర్టు వ్యవహారాల విషయంలో పన్నుల చెల్లింపు వ్యవహారాలలో సంప్రదింపులు చేస్తారు. దూర ప్రయాణాలు నిర్ణయం కాగలవు. ఆరోగ్యం ఫరవాలేదు. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. కొత్త పెట్టుబడులు, వ్యాపార విస్తరణకు అనుకూలత బాగుంది. ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

అగ్రిమెంట్లు విషయంలో జాగ్రత్త అవసరం. ఉద్యోగులకు మార్పులు, అధికారుల సహకారముంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. వారం మధ్యలో శుభవార్తలు వింటారు. నూతన వస్తు, వస్త్రాలు సమకూరుతాయి. యజమానులకు వర్కర్లతో సమస్యలుండవచ్చును. విద్యార్థులకు మంచి అభివృద్ధి కలదు. అనారోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ప్రభుత్వ అనుమతులందు ఆలస్యం, ఋణాలు మంజూరు వాయిదా పడగలవు. అనుకున్న పనులను ఉపాయం, తెలివితేటలు చూపి జరుపుకొనవలసి ఉంటుంది. శుభకార్యాలు నిర్ణయం కాగలవు. ఉద్యోగులకు శ్రమ అధికం. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. ఆరోగ్యం ఫరవాలేదు. ఆడిటర్లు, కళా క్రీడా సాంకేతిక రంగాల వారికి బాగుంటుంది.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఎటువంటి వత్తిడులకు, మొగమాటాలకు లొంగవద్దు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. మిమ్మల్ని అభిమానించే వారు పెరుగుతారు. విలువైన వస్తువులను సమకూర్చుకొంటారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. చేయదలచిన పనులకు సొంత పర్యవేక్షణ అవసరం. అధికారులకు కొత్త బాధ్యతలు, ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

వృత్తి వ్యాపారవృద్ధి ప్రయత్నాలు అనుకూలించి ఆదాయం పెరుగుతుంది. గృహ వస్తు వాహన రిపేర్లుంటాయి. ప్రయాణాలు వాయిదా పడగలవు. ముఖ్య పత్రాలు, నోటీసులు అందుకొంటారు. కోర్టు కేసులందు అనుకూలత కలదు. సోదరులతో కొద్ది విభేదాలు రావచ్చును. బాకీలు నిలబడిపోతాయి. అనుకున్న పనులు విజయవంతంగా జరుగుతాయి.

# టిఎన్ఎస్ఎఫ్ నూతన క్యాలెండర్


టిఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్

తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ -2018ను ఈ నెల 27న వెలగపూడి లోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా తిరుమల నాయుడు మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపథంలో నడిపేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ క్యాలెండర్‌ను రూపొందించామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అమ్మల్లా, నాయకులు లింగారెడ్డి, చైతన్యరెడ్డి, నూతేటి ప్రమోద్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కర్రసాములో ప్రతిభ చూపిన

## రెయిన్‌బో చిన్నారులు




తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఈ నెల 23, 24తేదీలలో జరిగిన స్టేట్ లెవల్ సిలంబం కాంపిటీషన్(కర్రసాము పోటీలు)లో నెల్లూరురూరల్ మండలం కలివెలపాలెం గ్రామంలోని రెయిన్‌బో సిబిఎస్ఇ పాఠశాలలో 7, 8 తరగతి చదువుతున్న విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. అండర్ 14, 17 అండ్ 19 విభాగాల్లో బాలురు, బాలికలు ప్రతిఒక్కరూ విజేతలుగా నిలిచి బంగారు పతకాలు సాధించారు. అంతేగాక ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రం నుంచి 30మంది విద్యార్థులు అర్హత సాధించగా అందులో 8మంది విద్యార్థులు రెయిన్‌బో పాఠశాలకు చెందినవారే! ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం విజేతలుగా నిలిచిన ఆర్.మేఘన(సింగిల్‌స్టిక్), సంజయ్‌కృష్ణ(సింగిల్ స్టిక్), యం.లీలామహాలక్ష్మి(డబుల్ స్టిక్), టి.జయంత్(డబుల్ స్టిక్), జాన్‌షాలమ్(కత్తిసాము), మహానిధి(బల్లెం), సత్యజిత్ సాకేత్(పోరాటం), హిమేష్‌రత్న(అండర్-17 ఫైట్)లను అభినందించి జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలని కొనియాడారు. కర్రసాము కోచ్ శ్రీనివాసులును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామగిరి విద్యాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరక్రియలు



మా తల్లిగారైన

**శ్రీమతి మద్దూరు కాంతమ్మ గారు**

తేది 22.12.2017 శుక్రవారము స్వర్గస్తురాలైనారు.

వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు:

మద్దూరు శేషగిరిరావు, మద్దూరు శ్రీనివాసులు

**ఉత్తరక్రియలు:** తేది. 03.01.2018 బుధవారము అల్లూరుపేట, అల్లూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.


అవార్డునందుకుంటున్న సి.ఐ సంగమేశ్వరరావు

## శెభాష్ నెల్లూరు పోలీస్!

నెల్లూరుజిల్లాకు ఎల్‌హెచ్ఎంఎస్ అవార్డు వచ్చింది. ఈ నెల 27న మంగళ గిరిలోని డిజిపి క్యాంపు కార్యాలయంలో తెలుగు రాష్ట్రాల డిజిపిల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర డిజిపి నండూరి సాంబశివరావు, తెలంగాణ రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పోలీసుశాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రవేశపెట్టిన ఎల్‌హెచ్ ఎంఎస్‌పై మాట్లాడారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన కడప, నెల్లూరుజిల్లా పోలీసులను, సిబ్బంది గుర్తించి అవార్డులు ప్రదానం చేసారు. ఎల్‌హెచ్ఎంఎస్ ద్వారా కడప, నెల్లూరులో నిందితులను పట్టుకున్నందుకు అధికారులను ప్రశంసించారు. అవార్డులు అందుకున్న వారిలో నెల్లూరు నగర డిఎస్పీ ఎన్‌బిఎం మురళీకృష్ణ, బాలాజీనగర్ సిఐ సంగమేశ్వరరావు, కానిస్టేబుళ్ళు ఆర్.రవి, బి.వెంకటేశ్వర్లు ఉన్నారు. కంట్రోల్ రూంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.కె. రియాజుద్దీన్, ఎ.సురేష్, టి.సందీప్, ఎస్.కె.బాబా ఉన్నారు.

### విఎస్‌యూ కళాశాలకు

## ఎన్ఎస్ఎస్ అవార్డు

నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాలకు జాతీయ ఎన్.ఎస్.ఎస్ అవార్డు లభించినట్లు వైస్ ఛాన్సలర్ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా యువిఎస్‌యూలో ఈ నెల 24న ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్‌రెడ్డిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అవార్డును కేంద్ర క్రీడల యువజన శాఖా మంత్రి కెర్నల్ రాజవర్ధన్‌సింగ్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. దేశంలో అత్యున్నత ప్రతిభ కలిగిన 10 ఎన్ఎస్ఎస్ అధికారులకు అవార్డులు ఇవ్వగా ఏపి నుంచి రమేష్‌రెడ్డి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. గత మూడేళ్ళ కాలంలో విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం అధికారికంగా 3223 మొక్కలు నాటిందని, 1075 యూనిట్ల రక్త సేకరణ చేసిందని, 8 ఎయిడ్స్ అవగాహన శిబిరాలు, 20 మెడికల్ క్యాంపులు నిర్వహించిందని వివరించారు. అవార్డు క్రింద రూ.70వేలు నగదు, మెడల్, ప్రశంసాపత్రం అందజేశారని, కళాశాలకు మెమెంటోతో పాటు లక్ష రూపాయలను ప్రిన్సిపల్ అందె ప్రసాద్‌కు అందజేశారన్నారు.

## నెల్లూరుకు నేషనల్ బెస్ట్ ప్రింటర్ అవార్డు



ముంబయిలో ఈ నెల 18 నుండి 21వ తేదీ వరకు భారతదేశ ప్రింటింగ్ పరిశ్రమ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ సందర్భంగా భారత దేశ ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ బెస్ట్ ప్రింటర్ అవార్డులను కూడా అందజేస్తుంటారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నుండి 22మంది గ్రాఫిక్స్ అధినేతలు పాల్గొన్నారు. నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ విఘ్నేశ్వర గ్రాఫిక్స్ అధినేత జి.ఉమామహేశ్వరరావు, దేశ ముద్రణ అధ్యక్షులు అశోకన్, కార్యదర్శి మర్డేకర్ చేతుల మీదుగా నేషనల్ బెస్ట్ ప్రింటర్ అవార్డును అందుకున్నారు. నెల్లూరులోని ప్రింటర్స్ అండ్ గ్రాఫిక్స్ అధినేతలు, సభ్యులు ఉమామహేశ్వరరావును అభినందించారు.

## రిచ్ డెంటల్ హాస్పిటల్‌కు నేషనల్ అవార్డు



నెల్లూరు పొగతోటలోని రిచ్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌లో వున్న రిచ్ డెంటల్ హాస్పిటల్‌లోని లిటిల్ టీత్‌ను ఉత్తమ చిన్నపిల్లల దంతవైద్యశాలగా గుర్తించి బెస్ట్ క్లీనిక్ ఆఫ్‌ది ఇయర్‌గా నేషనల్ అవార్డు ఇవ్వడం జరిగిందని రిచ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ టి.రవికుమార్ తెలిపారు. ఈ నెల 22వతేదీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దంత వైద్య విభాగంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ అవార్డులను ఫేమ్‌డెంట్, ముంబాయిలో ప్రదానం చేసినట్లు తెలిపారు. రిచ్ డెంటల్ హాస్పిటల్‌లో చిన్నపిల్లలకు ప్రైమరీ డెంటిస్ట్రీ లిటిల్ టీత్ విభాగం, పెద్దలకు పర్మినెంట్ డెంటిస్ట్రీ, వృద్ధులకు జీరియాట్రిక్ డెంటిస్ట్రీలు ఉన్నాయన్నారు. దంత వైద్య సేవల్లో రీసెర్చి చేసినందుకు అనేక పరిశోధనా పత్రాలు సమర్పించినందుకు రిచ్ డెంటల్ హాస్పిటల్ క్లీనిక్ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ కుమార్ మల్లినేనికి బెస్ట్ అకడమి అవార్డు లభించినందుకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీకాంత్‌కుమార్ మల్లినేని, డాక్టర్ సుధీర్‌లు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లికి ప్రమోషన్



నెల్లూరుజిల్లా వాకర్స్ డిప్యూటి గవర్నర్‌గా పందిళ్ళపల్లి పట్టాభిరామిరెడ్డిని నియమించినట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా-2 వైస్‌ప్రెసిడెంట్ ఎం.వి.సుబ్బారెడ్డి తెలిపారు. వీఆర్సీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్టాభిరామిరెడ్డి నిర్వహించిన సామాజిక సేవలు, సాధించిన అవార్డులను పురస్కరించుకుని వాకర్స్ ఇంటర్నేషనల్ నెల్లూరు డిస్ట్రిక్ట్ డిప్యూటి గవర్నర్‌గా నియామకం చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు ముత్తుకూరురోడ్డులోని ఓ హోటల్‌లో ఈ నెల 24న జరిగిన వాకర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అయిదు అవార్డులు అందుకోవడం ఆయన సేవాతత్పరతకు నిదర్శనమన్నారు. అనంతరం పట్టాభిరామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ భాస్కరరావు, నాగేశ్వరరావు, టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సునీతా సేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ


మహిళలకు శిక్షణనిస్తున్న సారంగం సులక్షి

మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడం సంతృప్తిగా ఉందని సునీతా సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్షి తెలిపారు. గూడూరు పట్టణంలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం వివిధ ఫ్యాషన్ డిజైన్లపై ఉచిత శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలో ఫ్యాషన్ రంగాన్ని ప్రతి ఒక్కరూ ఆరాధిస్తున్నారని తెలిపారు. దానికి అనుగుణంగా మహిళలు శిక్షణ తీసు కోవడం వల్ల ఆర్థికంగా ఎదగవచ్చునని తెలిపారు. పట్టు దారాలతో ఆకర్షణీయంగా చీరలకు మ్యాచింగ్ గాజుల తయారీ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సంస్థ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# నెల్లూరు 'దేశం'లో... అంతర్మథనం

(మొదటి పేజీ తరువాయి)

ఏ జిల్లా కూడా ఈ పార్టీకి కంచుకోట అని చెప్పలేనటువంటి రాజకీయ పరిస్థితులు రాష్ట్రంలో వున్నాయి. తెలుగుదేశం క్లీన్‌స్వీప్ చేసిన గోదావరి జిల్లాల్లో ఆ పార్టీకి ఇప్పుడంత గ్యారంటీ లేదు. వైసిపి విజయఢంకా మోగించిన కడప, కర్నూలు జిల్లాల్లో ఆ పార్టీ ఇప్పుడు అంతే బలంగా వుందని చెప్పే పరిస్థితి లేదు. అన్ని జిల్లాల్లోనూ రాజకీయ పరిస్థితులు మారిపోయాయి.

ఒక్క నెల్లూరుజిల్లాలో మాత్రం 2014 ఎన్నికల నాటి వాతావరణం మారలేదు. ఈ జిల్లాలో వైసిపి బలహీనపడ్డ దాఖలాలు గాని, టీడీపీ బలం పుంజుకున్న ఆనవాళ్ళు గాని లేవు. జిల్లాలో నెల్లూరు, తిరుపతి లోక్‌సభ స్థానాలు, పది అసెంబ్లీ స్థానాలుంటే ఏ ఒక్క స్థానంలో కూడా తెలుగుదేశం గెలుస్తుందనే గ్యారంటీ లేదు. 2014 ఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ నుండి తెలుగుదేశం అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి కేవలం 13వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు. రేపు ఎన్నికల్లో కూడా తిరిగి ఆయనే పార్లమెంటు అభ్యర్థి అయినా గెలుస్తాడన్న ధీమా లేదు. 2014 ఎన్నికల్లో ఆయనకు క్రాస్ ఓటింగ్ బాగా జరిగింది. ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత మీదే ఓటింగ్ జరగొచ్చు. కాబట్టి క్రాస్ ఓటింగ్‌కు అవకాశం వుండదు. ఇదే ఆదాల వైసిపి లోక్‌సభ అభ్యర్థి అయితే సునాయాసంగా గెలుస్తాడని రాజకీయ విజ్ఞులు భావిస్తున్నారు. నెల్లూరురూరల్ టీడీపీ అభ్యర్థిగా కూడా ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేరు పరిశీలనలో ఉంది. అయితే ఇక్కడ నుండి కూడా ఆయన గెలుస్తాడని చెప్పే అవకాశం లేదు. ఇక్కడ సిటింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజల్లోకి దూసుకుపోయాడు. ప్రజల మధ్యే ఉంటున్నాడు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాడు. పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోతున్నాడు. ఇక్కడ శ్రీధర్‌రెడ్డిని వెనక్కు నెట్టి గెలవడానికి తపస్సు చేయాల్సిందే! అదే ఆదాల వైసిపి అభ్యర్థిగా లోక్‌సభకైనా, అసెంబ్లీకైనా ఎక్కడైనా గెలవగలడనే ప్రచారం వుంది. నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్ కూడా స్ట్రాంగ్‌గా ఉన్నాడు. అతనిపై వ్యతిరేకత లేదు. ప్రజల మధ్యే ఉంటున్నాడు. ప్రభుత్వంతో పోరాడుతున్నాడు. అందరినీ కలుపుకుపోతున్నాడు. ఇతనిపై కూడా ఎవరిని పోటీ పెట్టాలి అనే అంతర్మథనం జిల్లా తెలుగుదేశంపార్టీలో సాగుతోంది. ఒక దశలో మంత్రి నారాయణ పేరు కూడా తెరమీదకొచ్చింది. నారాయణ పోటీ చేస్తే గట్టి ఫైటే ఉండొచ్చు. కాని, గెలుపుకు గ్యారంటీ లేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితి నారాయణకు అవసరం లేదు. ఆయన కావాలనుకుంటే తెలుగుదేశంలో ఏ పదవైనా వస్తుంది. అదీగాక నారాయణ రాష్ట్రం మొత్తం మీద ఎలక్షన్ పర్యవేక్షించాలి. ఆర్థిక వ్యవహారాలు పరిశీలించాలి. నారాయణ లాంటి సమన్వయకర్తను ఒక నియోజకవర్గంలో ఇరికించలేరు. అలా ఇరికిస్తే పార్టీకే నష్టం. కాబట్టి అనిల్‌కు ధీటైన అభ్యర్థి ఎవరన్నదానిపై పార్టీలో సందిగ్ధత నెలకొంది. సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని మించిన అభ్యర్థి లేడు. ఆయనకు కూడా గెలుపు కోసం యుద్ధం తప్పదు. ఆత్మకూరు వరకు ఆనం రామనారాయణరెడ్డి అభ్యర్థి అయితే ఇక్కడ ఉత్కంఠ పోరే నడుస్తుంది. అలాగని ఆనం రామనారాయణరెడ్డి గెలుపు నల్లేరుపై నడక అని చెప్పలేం. ఆయనకు గట్టిపోటీ తప్పదు. అదే ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ వైసిపి అభ్యర్థి అయితే వార్ వన్‌సైడే అన్నట్లుగా ఉంటుంది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్యకు సరైన అభ్యర్థి తెలుగుదేశం వాళ్ళకు ఇంకా దొరకలేదు. ఆ దిశగా అన్వేషణ సాగుతున్నట్లు తెలుస్తోంది. వైసిపి నుండి తెలుగుదేశంలో చేరిన గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కే సీటిస్తే గెలుపు గ్యారంటీ లేదు. కాని, సీటు ఇవ్వక తప్పని పరిస్థితి. కోవూరులోనూ పార్టీ అయోమయస్థితిలో వుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి వ్యతిరేకంగా పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి వర్గం పని చేస్తోంది. ఈసారి సీటు విషయమై వచ్చే గొడవలే ఇక్కడ పార్టీని దెబ్బతీసేటట్లున్నాయి. కావలిలో ఈసారి బీద మస్తాన్‌రావు లేదా బీద రవిచంద్ర పోటీ చేస్తే సరేసరి... మంచిపోటీ వుంటుంది. వాళ్ళు కాకుండా కొత్త అభ్యర్థి తెరమీదకు వస్తే వైకాపాకు పండుగే! వెంకటగిరిలోనూ దేశం అయోమయంలో వుంది. సిటింగ్ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణపై తీవ్ర వ్యతిరేకత వుంది. కాకపోతే ఆయనను తప్పిస్తే ఎవరిని పెట్టాలో అర్థం కావడంలేదు. ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావుపై వ్యతిరేకత వున్నా, ఆయనకంటే మెరుగైన అభ్యర్థి కనిపించడం లేదు నియోజకవర్గంలో.

ఇలా జిల్లా అంతటా తెలుగుదేశంకు ఉత్సాహవంతమైన వాతావరణం లేదు. సగం నియోకవర్గాల్లో సరైన అభ్యర్థులే లేరు. 2014 ఎన్నికల్లో మంచి ఫలితాలు రానందుకే జిల్లా తెలుగుదేశం నాయకులు చంద్రబాబు చేత ఇప్పటికి కూడా తిట్లు తింటున్నారు. జిల్లాలో మునుపటి పరిస్థితికి నేటికి పెద్దగా మార్పులేదు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీలో ఎవరుంటారో, ఎవరు వెళతారో చెప్పలేని పరిస్థితి. మొత్తానికి చంద్రబాబు కడప, కర్నూలులలో తన హవాను సాగించినా, నెల్లూరుజిల్లా మాత్రం ఆయనకు కొరుకుడుపడని కొయ్యగానే వుంది.

# ముందస్తు యుద్ధానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికీ పోరు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని రెడ్ల మధ్య ఏ మేరకు చిచ్చు పెట్టాలో, చీల్చాలో ఆమేరకు చేసాం. ముగ్గురు వైసిపి ఎంపీలను, 23మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నాం, చాలా చోట్ల వైసిపికి అభ్యర్థులనే లేకుండా చేసాం, ఎన్నికలకు ఇంతకంటే మంచి వాతావరణం ఇంకేముంటుంది. కొలిమి బాగా వేడిమీదున్నప్పుడే ఇనుమును వంగదీయాలి. రాజకీయ వాతావరణం అనుకూలంగా వున్నప్పుడే ఎన్నికలకు పోయి లబ్ది పొందాలి. ఈ ఆలోచనతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందస్తు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.

2014లో అధికారం దక్కడమే చంద్రబాబుకు రాజకీయ పునర్జన్మలాంటిది. ఆ ఎన్నికల్లో ఓడిపోయుంటే ఆయన పరిస్థితి వేరేగా వుండేది. అధికారం దక్కింది మొదలు ఆయన రాష్ట్రాభివృద్ధి కోసం కంటే రాష్ట్రంలో ప్రతి పక్షాన్ని నిర్వీర్యం చేయడం కోసమే ఎక్కువుగా కృషి చేసాడు. బలమైన ప్రతిపక్షం లేకుంటే వచ్చే ఎన్నికల్లో తిరిగి సులభంగా అధికారం దక్కించుకోవచ్చన్నది ఆయన ఆశ. అందుకే ప్రతిపక్షాన్ని అసెంబ్లీలోనూ, బయటా బలహీనపరచడానికి చేయని ప్రయత్నమంటూ లేదు. దీని కోసం విలువలను, రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కారు కూడా!


ఇక నంద్యాల, కాకినాడ ఉపఎన్నికల్లో విజయాలు చంద్రబాబులో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. ఎన్ని కోట్లు ఖర్చుపెడితే, ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడితే అక్కడ గెలిచామన్నది ఆయన ఆలోచించడం లేదు. ప్రతిపక్షం బలహీనంగా వుంది, ప్రజలు మనల్ని బలంగా నమ్ముతున్నారనే నమ్మకంతోనే వున్నాడు. అలాగే జగన్ కేసుల విషయంలో ఏదో ఒకటి తేలకముందే ఎలక్షన్‌కు పోవాలి. 2జీ స్పెక్ట్రం కేసు చూసాక జగన్ కేసు విషయంలో కూడా సందేహాలు నెలకొన్నాయి. జగన్ మీద ఇప్పుడెలాగూ లక్షకోట్ల అవినీతి ముద్ర వేసారు. కేసులు, కోర్టులు చూపించే ఇంతకాలం అసెంబ్లీలో, బయటా జగన్‌పై ఎదురుదాడి చేస్తూ వచ్చారు. జగన్‌పై కేసులు ప్రజల్ని కొంతవరకు ప్రభావితం చేస్తూనే వున్నాయి. అంతపెద్ద 2జీ స్పెక్ట్రం స్కామ్ గాల్లో తేలిపోయింది. అలాంటిది జగన్‌పై కేసులు కక్ష పూరితంగా పెట్టినవి. సోనియాగాంధీకి ఎదురుతిరిగాడు కాబట్టే ఆయనపై కేసులు నమోదయ్యాయన్నది జగమెరిగిన సత్యం. ఇటీవల రాజకీయ నాయకులపై నమోదైన కేసులన్నీ కూడా త్వరిత గతిన విచారణ జరిపి తీర్పులొస్తున్నాయి. ఆ కోణంలో జగన్ కేసు కూడా తుదివిచారణ కొచ్చి నిర్దోషిగా తేలితే... తెలుగుదేశం చేతిలో వున్న ఆ ఒక్క ఆయుధం పోతుంది. జగన్‌ను వీళ్ళు వేలెత్తి చూపడానికి ఏమీ ఉండదు. ప్రజల్లో కూడా జగన్ పట్ల సానుభూతి పెరుగుతుంది. ఒకవేళ దోషిగా తేలినా ఇప్పటికీ అప్పటికీ పెద్ద మార్పుండదు. అంతేకాదు, పార్లమెంటు ఎన్నికలకు ముందే అసెంబ్లీ ఎన్నికలను జరిపించి అందులో గెలిస్తే జాతీయ రాజకీయాలలో చంద్రబాబు ప్రాధాన్యత పెరుగుతుంది. లోకేష్‌ను రాష్ట్రంలో వుంచి చంద్రబాబు ఢిల్లీ వైపు చూడొచ్చు. ఇప్పటివరకు తనను చిన్నచూపు చూసిన బీజేపీని దూరంగా పెట్టి, బీజేపీ వ్యతిరేక పార్టీలన్నింటినీ ఒక కూటమిగా ఏర్పాటు చేయొచ్చు. ఆ కూటమికి తానే నేతృత్వం వహించవచ్చు. 2019 ఎన్నికల్లో హంగ్ ఫలితాలు వస్తే ప్రత్యామ్నాయ కూటమిదే కీలకపాత్ర అవుతుంది. అప్పుడు తృతీయ కూటమి నుండి ప్రధాని పదవికి చంద్రబాబు పేరును కూడా పరిగణలోకి తీసుకోవాల్సి వుంటుంది. ఎందుకంటే ఇప్పుడు ఆయా రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల నేతలు తమ రాష్ట్రాలను వదిలొచ్చే పరిస్థితుల్లో లేరు. సీనియర్‌గా ములాయంసింగ్ యాదవ్ వున్నా యూపీలో బలహీనపడ్డాడు. కొడుకును రాష్ట్ర రాజకీయాలలో వుంచి ఢిల్లీలో ఉండగల అవకాశం చంద్రబాబుకే వుంది. కాబట్టే 2018లోనే ఆయన 'ముందస్తు'కు రెడీ అవుతున్నాడు. ముక్కోటి దేవతలు ఆయన ఆలోచనలను పసిగట్టి తథాస్తు అంటే మనకు ముందస్తే...!

# ఘనంగా వాజ్‌పేయి జన్మదినం

భారతదేశ మాజీప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి 93వ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ నెల 25న ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ నగర కార్యదర్శి చిలకపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నెల్లూరు బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, యరబోలు రాజేష్, ప్రభాకర్, గడ్డం విజయ్‌కుమార్, సత్యనారాయణ, జయచంద్ర, శివ, సీతారామయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## జీహుజూర్ అనకుంటే...

# బదిలీ వేటే!



ఢిల్లీరావు ▶



అలీమ్ బాషా ◀

### నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ మారాడు

### అజీజ్ భాయ్‌కు తోడుగా అలీమ్ భాయ్

*నెల్లూరు నగరపాలక సంస్థకు ఒక సంప్రదాయం వుంది. ఏ కమిషనర్ కూడా ఇక్కడ ఆరు నెలలు మించి పనిచేయకూడదు. మహా అంటే తొమ్మిది నెలలు. అదిగో ఆ సాంప్రదాయమే మారలేదు. వచ్చి 9 నెలలు కూడా తిరక్కుండానే నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఢిల్లీరావును బదిలీ చేసారు.*

ప్రస్తుతం నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(నుడా)కు ఇన్‌ఛార్జ్ వైస్ ఛైర్మెన్‌గా వ్యవహరిస్తున్న ఢిల్లీరావును అదే పోస్ట్‌లో పూర్తిస్థాయి వైస్‌ఛైర్మెన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఢిల్లీరావు త్వరలోనే కంఫర్ట్ ఐఏఎస్ శిక్షణకు వెళ్ళనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీరావు స్థానంలో కొత్త కమిషనర్‌గా ఆలీమ్ బాషాను నియమించారు. ప్రస్తుతం ఆయన మున్సిపల్ పరిపాలనా విభాగంలో మున్సిపల్ పాఠశాలల డైరెక్టర్‌గా వుంటూ ఇక్కడకు బదిలీ అయ్యారు.

2014లో కౌన్సిల్ ఏర్పడింది మొదలు ఆరు నెలలు మించి ఇక్కడ ఏ కమిషనర్ ఉండడం లేదు. కొందరు తమంతటతామే బదిలీ చేయించుకుని వెళితే ఇంకొందరిని తమ మాట వినడం లేదని అధికారపార్టీ వాళ్ళే బదిలీ చేయించారు. ఈ కౌన్సిల్ ఏర్పడేనాటికి కమిషనర్‌గా వున్న శ్యాంసన్‌ను 2014 అక్టోబర్‌లో బదిలీ చేశారు. నెల్లూరు కార్పొరేషన్‌కు ఐఏఎస్ ఆఫీసర్ అయితే బాగుంటుందని చెప్పి ఐఏఎస్ కమ్ ఐపిఎస్ అయిన చక్రధర్‌బాబును కమిషనర్‌గా తెచ్చారు. అయితే ఆయనను కుదురుగా పనిచేసుకోనీయలేదు. ఆయన పనులకు అడ్డంపడ్డారు. కొంతకాలానికే ఆయన పై కత్తి కట్టారు. చివరకు రాజకీయ కారణాలతో ఆయనను పాడేరు ఫారెస్ట్‌కు బదిలీ చేశారు. ఆ తర్వాత కమిషనర్‌గా వచ్చిన పివివిఆర్ మూర్తిని కూడా 9నెలలకే రాజకీయ కారణాలతో తరిమేశారు. ఆ తర్వాత వచ్చిన వెంకటేశ్వర్లు పదినెలల పాటు బాగానే పాకులాడాడు. ఇక్కడ నాయకులతో ఊరేగలేక తనపాటికి తానే బదిలీ చేయించుకున్నాడు. ఈయన వెళ్లిన తర్వాత ఇంతియాజ్, బి.రామిరెడ్డి, రవి కృష్ణంరాజులు మూడు నెలల పాటు ఇన్‌ఛార్జ్ కమిషనర్‌లుగా పనిచేశారు. ఈ ఏడాది మార్చి 31న ఢిల్లీరావు కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. నిజాయితీగా, సమర్ధవంతంగా పని చేస్తున్నాడని పేరు తెచ్చుకున్నాడు. ఆక్రమణల తొలగింపు విషయంలో ఎవ్వరి మాట వినలేదు. ఎవరితో రాజీ పడలేదు. దీంతో అధికారపార్టీ నేతలతో విభేదాలొచ్చాయి. ఆ విభేదాలతోనే ఇప్పుడు బదిలీ జరిగినట్లుగా తెలుస్తోంది. కౌన్సిల్ ఏర్పడిన ఈ మూడూ ముప్పావు సంవత్సరాల కాలంలో ఇన్‌ఛార్జ్‌లతో కలిపి 9మంది కమిషనర్లు మారారు. ఆలీమ్ బాషా పదో కమిషనర్. ఈయన కూడా సాంప్రదాయాన్ని పాటిస్తాడో, సాంప్రదాయాన్ని బద్ధలు కొడతాడో చూడాలి. ఏదేమైనా కమిషనర్ల బదిలీకి ఒక రికార్డున్నది ఏర్పాటు చేస్తే తొలిగా ఆ రికార్డు నెల్లూరు కార్పొరేషన్‌కే దక్కుతుంది.









Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com